1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

శుక్రవారం | మార్చి 29, 2024 | www.navatelangana.com

కేటీఆర్‌పై హన్మకొండ పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ నేతల ఫిర్యాదు



నవతెలంగాణ-హనుమకొండ

సీఎం రేవంత్‌రెడ్డిపై గత మూడు రోజుల నుండి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నందుకు నిరసనగా గురువారం పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ఎస్‌హెచ్‌ఓ హన్మకొండ కేటి ఆర్‌ను అరెస్ట్ చేసి అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా బత్తిని శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ రూ. 2500 కోట్లు కాంట్రాక్టర్లు, బిల్డర్స్ దగ్గర వసూలు చేసి ఢిల్లీకి పంపించాడని అబద్దాలు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీపై, సీఎం రేవంత్‌రెడ్డిపై వ్యక్తిగతంగా మాట్లాడుతూ వారి పరువు, బాధ్యతలకు భంగం కలిగించే విధంగా కేటీఆర్ మాట్లాడుతున్నాడని అన్నారు. సీఎం లోక్ సభ ఎన్నికల తరువాత బీజేపీలోకి వెళ్తాడని ముఖ్యమంత్రి స్థాయిని తగ్గించే విధంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపిస్తున్నాడనిన్నారు. కేటీఆర్ వద్ద ఎటువంటి ఆధారాలు లేకున్నా తప్పుడు మాటలు, నిరాధారా ఆరోపణలు చేస్తూ ముఖ్య మంత్రిపై నిరాదా రమైన మాటలు మాట్లాడి వ్యక్తిగత పరువు ప్రతిష్టకు భంగం కలిగించినందున కల్వకుంట్ల తారక రామారావుపై కేసునమోదు చేసి అతనిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కేటీఆర్ వ్యాఖ్యలు ఇలాగే కొనసాగితే వారిపార్టీ గుర్తింపు రద్దుకు ఎలక్షన్ కమీషన్ ను కలిసి పార్టీ గుర్తింపు రద్దును చేయాలని కోరుతామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి ఈవి.శ్రీనివాస్‌రావు, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్‌యాదవ్, పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయశ్రీ రాజాలి, సీనియర్ నాయకులు నాయిని లక్ష్మా రెడ్డి, సయ్యద్ రాజాలి, బంక సంపత్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు తోట వెంకట రాజ్ కుమార్, లీగల్ సెల్ నాయకులూ తొగరు జగన్ మోహన్ రెడ్డి, రావుల శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు అలువల కార్తిక్ , జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్‌యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఎస్.కుమార్‌యాదవ్, గాండ్ల స్రవంతి, మంద రాకేశ్, బంక రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

నృసింహస్వామి దేవస్థానం అభివృద్ధి కృషి చేస్తా

- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-హనుమకొండ

హనుమకొండ న్యూ శాయంపేటలోని శ్రీ త్రివేద్రాది సంతోష్ నృసింహ స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం న్యూ శాయంపేట పరిధిలోని నృసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కళ్యాణం సందర్భంగా మంత్రి సురేఖ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు, వేల్పుల మోహన్‌రావు, గ్రంధి సత్యవతి సూర్యనారాయణలు స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ న్యూ శాయంపేటలో అతి పురాతనమైన దేవస్థానం ఉండడం స్థానిక ప్రజల అదృష్టమని ఈ దేవస్థానం అభివృద్ధికి సంబంధించి తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భారతాల వెంకన్న, బొల్లం యాదగిరి వెనుకంటి కుమార్, అర్చకులు, 31వ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-పర్వతగిరి

ఎస్సీ, ఎస్టీ సంక్షేమ గురుకుల పాఠశాలలో 6వ తరగతి నుండి 9వ తరగతుల్లో గల మిగిలిపోయిన సీట్లకు దరఖాస్తులు చేసుకోవాలని డిసిఓ, ప్రిన్సిపాల్ ఆర్.సమ్మయ్య తెలిపారు. ఇందుకుగాను నిర్వహించే ప్రవేశ పరీక్ష తేదీ ఈనెల 30 వరకు పొడిగించినట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

జీపీ షాపింగ్ కాంప్లెక్స్ గదుల వేలం ఖరారు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతి కార్యాలయం పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్ గదుల వేలం పాటను ఎంపీడీవో, స్పెషల్ ఆఫీసర్ ఎం.శంకర్, ఎంపీఓ పాక శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేలం పాటలో మొత్తం జీపీ పరిధిలోని 20 రూములకు గాను 12 రూములకు గాను అద్దెకు ముందుకు రాగా వాటికి మొత్తం రూ.3,94440లకు ఖరారైనట్లు వారు తెలిపారు. మిగతా 8 రూములకు ఈ నెల 30 శనివారం రోజున వేలం నిర్వహిస్తామని ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి సాలూరి రఘు తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాల హుండీ లెక్కింపు

నవతెలంగాణ-గీసుగొండ

కొమ్మల నరసింహస్వామి హుండీ మొదటి విడత హుండీ లెక్కింపు కార్యక్రమం గురువారం దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ శ్రీనివాస చార్యులు ,ప్రధాన అర్చకులు కాండూరి రామాచార్యులు ఆధ్వర్యంలో లెక్కింపు ప్రారంభించారు. హుండీ లెక్కింపు ముగిసే సరికి 7,24,393 రూపాయలు ఆదాయం హుండీ ద్వారా దేవస్థానానికి సమర్పించుకున్నారు.కొబ్బరి చిప్పలు వేలంకిగాను 1,04,116 రూపాయలు,కొబ్బరికాయల వేలం 6,30,000 రూపాయలు, పూట్నాలు, పెలాల వేలం 18,500 రూపాయలు మొత్తం 7,52,616 రుపాయలు వేలం ద్వారా సమకూరిందని ఈవో శేషగిరి తెలిపారు. ఈకార్యక్రమంలో పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి, ఎంపీపీ భీమగాని సౌజన్య, ఎంపీటీసీ గోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పరపల్లి విద్యార్థికి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం



నవతెలంగాణ-చెన్నారావుపేట

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా ఆర్బీఐ ఆన్‌లైన్ వేదికగా నిర్వహించిన నినాదాల పోటీల్లో మండల పరిధిలోని ఉప్పరపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి వెలిదె ఆకాష్ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి రూ.4వేల నగదు బహుమతిని ప్రశంస పత్రాలను అందుకోనున్నట్లు వరంగల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలీ రాజు, హెచ్ఎం టి.జయ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి ఆకాష్, గైడ్ టీచర్ మమతలను డీఈవో డి.వాసంతి అభినందించినట్లు హెచ్ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ సునీత, రాగి శశిధర్ ,కె.సంతోష్ కుమార్,బాలాజీ రావు, ఏ.ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, జి.సుందర్, కె. మాధవి టి.మురళి, బి.రవీందర్, కె.మోహన్ రావు, ఓ.కష్ణ, రమేష్, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర తదితరులు అభినందించారు.

టెట్ ఆన్‌లైన్ ఫీజులు నిరుద్యోగులకు భారం

నవతెలంగాణ-చెన్నారావుపేట

టెట్ ఆన్‌లైన్ ఫీజులు పెంచడం నిరుద్యోగులకు పెనుభారంగా మారిందని ఏఐఎఫ్‌డీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. గురువారం ఏఐఎఫ్ డీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం టెట్, ఉపాధ్యాయ అర్హత పరీక్ష, పరీక్ష ఫీజును అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగులపై పెనుభారం పడుతుందన్నారు. నిరుద్యోగులు ఆర్థికంగా మానసికంగా నష్ట పోయిన ఉన్నారని అన్నారు. నిరుద్యోగులకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వారి పరిస్థితులను అర్థం చేసుకొని ఆన్‌లైన్ టెట్‌పరీక్ష ఫీజును తగ్గించాలని వారికి న్యాయం చేకూర్చాలని పాత పద్ధతిలోనే పరీక్ష ఫీజు విధానాన్ని కొనసాగించాలని లేదంటే పరీక్ష ఫీజును ఫ్రీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

వరంగల్ ఎంపీ సీటును సీపీఐకి కేటాయించాలి

నవతెలంగాణ-శాయంపేట

వరంగల్ పార్లమెంటు సీటును సీపీఐకి కేటాయించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. మండలంలోని పెద్దకొడపాక రెవెన్యూ శివారులోని గుడిసెవాసుల కాలనీలో గురువారం సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో జాతీయ, రాష్ట్ర స్థాయిలో వామపక్షభావాలు కలిగిన వారిని ఎన్నుకొని మతతత్వ శక్తులకు అడ్డకట్ట వేయాలని, దానిలో భాగంగా వరంగల్ ఎంపీ సీటును సిపిఐకి ఇవ్వాలని కోరారు. ఇండ్లు లేని నిరుపేదలకు 633 సర్వే నెంబర్‌లని ప్రభుత్వ భూమిలో15నెలల నుండి నిరుపే దలు గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభు త్వం శాశ్వతపట్టాలు, ఇండ్లు, విద్యుత్, మౌలికవసతులు కల్పించా లని, లేనియెడల గుడిసెవాసులతో పోరాటానికి సిద్ధమని హెచ్చ రించారు.

అనంతరం మండల స్థాయి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా బత్తిని స దానందం, సహాయ కార్యదర్శిగా అనుకారి అశోక్, సముద్రాల రవి తో పాటు 23 మందితో మండల కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, ఎండి.ఉస్మాన్‌పాషా, పన్నాటి రాంబా బు, ఇల్లందుల రాములు, భోగి రమేష్, ముంద్రాతి రమేష్, గౌసియా సుల్తానా, రమాదేవి, రమ, ఇస్సాకలి తదితరులు పాల్గొన్నారు.

యధేచ్ఛగా అనుమతిలేని భవన నిర్మాణాలు

- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు
- నోటీసులకే పరిమితం... చర్యలు శూన్యం
- మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు ఇది





నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట మున్సిపల్ పరిధిలో విచ్చలవిడిగా అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేపడుతున్నారు. పలువురు తీసుకొన్నా అనుమతికి విరుద్ధంగా భవన నిర్మాణాలు చేస్తూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. ప్రధాన రహదారుల పక్కన వ్యాపార సముదాయల నిర్మాణాలు ఇలా యధేచ్ఛగా సాగుతున్నా పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, ప్రేక్షకుల్లా వ్యవహరించడం విడ్డూరంగామారింది. ఇక మున్సిపల్ పాలకవర్గం అక్రమ నిర్మాణాలు, అనుమతి లేని కట్టడాలపై ఇప్పటికీ నోరుమెదపిన దాఖలాలు లేవు. కౌన్సిల్‌లో అక్రమ నిర్మాణాలకు పచ్చజెండా ఊపుతూ చేతులుదులుపుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. అక్రమనిర్మాణాలను కూల్చడానికి ఆర్డీవో చైర్మన్‌గా ఉన్న టాస్క్‌ఫోర్స్ పరిమితమైంది. అనుమతిలేని క ట్టడాలు పట్టణ ప్రజలకు తీవ్ర ఆటంకంగా, అసౌకర్యంగా మారాయి.

మహబూబాబాద్ రోడ్డులో యధేచ్ఛగా ఫంక్షన్ హాల్ నిర్మాణం

మహబూబాబాద్ రోడ్డులో ఎలాంటి అనుమతులు లేకుండా బహటంగా ఫంక్షన్‌హాల్ నిర్మాణం సాగుతుంది. జాతీయ రహదారి-365 పక్కనే నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన కట్టడం దాదాపు పూర్తిదశకు చేరుకుంది. పిల్లర్ల నిర్మాణదశలో అధికారులు నిలుపుదల చేశారు. అయినా యజమాని ఇప్పటి వరకు అనుమతికోసం దరఖాస్తు కూడా చేయలేదు. తిరిగి ఇటీవల యధాతథంగా నిర్మాణం చేపట్టి పై అంతస్తు పైకప్పు కూడా వేశాడు. కమిషనర్ నోటీసులు జారీ చేసినా పట్టించుకోకుండా నిర్మాణాన్ని కొనసాగిస్తునేఉన్నాడు. ఈ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి జాతీయ రహదారికి సెట్ బ్యాక్ కాలేదు. పట్టణ ప్రణాళిక విభాగ నిబంధనల ప్రకారం ఫంక్షన్ హాల్‌కు రోడ్డుకుసెట్ బ్యాక్ పార్కింగ్ ఏరియా, ఇతర కనీస సౌకర్యాలు ఉండే విధంగా తగినంత ఓపెన్ స్థలం ఉండాలి. ఈ ఫంక్షన్‌హాల్ వద్ద ఇలాంటి నిబంధనలు పాటించకుండానే నిర్మాణం చేయడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. జాతీయ రహదారిపై నిత్యం రాకపోకల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సంబంధించిన నిబంధనలు ఏవి పాటించక పోవడంవల్ల ప్రారంభమయ్యాక ప్రమాదాలు చోటు చేసుకొనే అవకాశాలు లేకపోలేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనుమతి తీసుకో కుండా చేపడుతున్న నిర్మాణాలను నిలుపుదల చేయాల్సిన మున్సిపల్ అధికారులు నోటీసులకే పరిమితమైనందునే ఇలా ఎ ట్టణంలో విచ్చలవిడిగా నిర్మాణాలు పుట్టుకొస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

వరంగల్ రోడ్డులో అనుమతికి విరుద్ధంగా వ్యాపార సముదాయ నిర్మాణం

పట్టణంలోని వరంగల్ రోడ్డులో శ్మశాన వాటిక దారికి పక్కన జీప్లస్-4 వ్యాపార సముదాయం నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్నారు. మున్సిపల్ నుంచి జీప్లస్-3గా అనుమతి తీసుకొని ఇందుకు విరుద్ధంగా పెంట్ హౌజ్ పేరిట జీప్లస్-4 నిర్మాణం చేపట్టారు. పట్టణ ప్రణాళిక నిబంధనల ప్రకారం తీసుకున్న అనుమతి ప్రకారమే నిర్మాణం చేపట్టాల్సి ఉంది. నిర్మాణ వైశాల్యంలో 22 శాతం పార్కింగ్‌కు కేటాయించాల్సి ఉంది. భవన డిజైన్‌లో గ్రౌండ్ ఫ్లోర్ పార్కింగ్ ప్రదేశంగా చూపించగా జీప్లస్-2కు అనుమతి ఇచ్చారు. ఇలా కాకుండా సదరు భవన యజమాని జీప్లస్-4 నిర్మాణం చేశాడు. ఇందులో నాలుగో అంతస్తును పెంట్‌హౌజ్‌గా చెబుతూ నిర్మాణం కొనసాగిస్తున్నాడు. పెంట్ హౌజ్‌కు కూడా అనుమతి తీసుకోవాల్సిందేనని పట్టణ ప్రణాళికాధికారులు చెబుతున్నారు. అనుమతికి విరుద్ధంగా నిర్మాణం చేయడంపై అధికారులు నోటీసులు జారీ చేశారు. అయినా ఇట్టి నిర్మాణ పనులు యథావిధిగానే సాగుతుండడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ఇప్పటికైనా మున్సిపల్ పాలకవర్గం స్పందించి బాధ్యతను నిరూపించుకోవాలని, మున్సిపల్, పట్టణ ప్రణాళికాధికారులు తక్షణమే అనుమతిలేని నిర్మాణాలు, అనుమతికి విరుద్ధంగా చేపడుతున్న వ్యాపార సముదాయలపై తక్షణ చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

నోటీసులు జారీ చేశాం..చర్యలు తీసుకుంటాం: శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్



పట్టణంలో పలు నిర్మాణాలు చేపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చాయి. పట్టణ ప్రణాళికాధికారి నివేదిక ప్రకారం మహబూబాబాద్ రోడ్డులో నిర్మాణం చేపడుతున్న ఫంక్షన్‌హాల్ యజమానికి ఇదివరకే నోటీసులు జారీచేశాం. ఈ అక్రమ కట్టడాన్ని కూల్చడానికి ఆర్డీవో నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్ కమిటీకి నివేదించాం. వరంగల్ రోడ్డులో జీప్లస్-3కి మాత్రమే అనుమతి తీసుకున్నారు. అనుమతి విరుద్ధంగా నిర్మాణం చేపడుతు న్నట్లు టౌన్ ప్లానింగ్ అధికారి పరిశీలనలో వెల్లడైయింది. జారీచేసిన నోటీసుకు యజమాని సంతృప్తికరమైన సంజాయిషీ ఇవ్వలేదు. నిబంధనల ప్రకారం జరిమానా విరుద్ధమైన కట్టడానికి అనుమతి రుసుము వసూళ్ల చేస్తాం.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి

- ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-హన్మకొండ

ప్రభుత్వ పాఠశాలల్లో రాబోయే విద్యా సంవత్సరం విద్యార్థుల నమోదును పెంచాలని వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలు గుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. గురువారం 'ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు' అనే అంశంపై హంటర్ రోడ్‌లోని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో వర్క్‌షాప్ జరిగింది. హనుమకొండ మరియు వరంగల్ రెండు జిల్లాశాఖల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్‌కు హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు ఏం సదాశివరెడ్డి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు చాలా తక్కువగా అవుతోందని, దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలు ప్రమాదకరస్థాయిలో ఉన్నాయన్నారు. ప్రభు త్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని ఈ సందర్భంగా అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాల్సిన ఆవశ్యకతపై వర్క్‌షాప్‌లో చర్చించారు. మండలాన్ని యూనిట్‌గా తీసుకొని 75 నుంచి100 మంది విద్యార్థులు ఉండే విధంగా పాఠశాలలను విలీనం చేయాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు తరగతికి ఒక గది, ఒక ఉపాధ్యాయుడు, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలని నర్సిరెడ్డి అన్నారు. అలాగే ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేకటెట్ నిర్వహించాలని ఈ సందర్భంగా నర్సిరెడ్డి డిమాండ్ చేశారు.

హనుమకొండ జిల్లాలో 337 ప్రభుత్వ ప్రాథమి క పాఠశాలల్లో 13,838 విద్యార్థులు నమోదు అయ్యారని, అదేవిధంగా హనుమకొండ జిల్లాలోని 293 ప్రైవేట్ ప్రాథమిక పాఠశాలల్లో 4,0901 మంది విద్యార్థులు నమోదు అయ్యారన్నారు. విద్యార్థుల నమోదుకు ప్రభుత్వ పాఠశాలలో తక్కువ మంది విద్యార్థులు నమోదు కావడానికి చాలా కారణాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకొని విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రాథమికోన్నత పాఠశాలల్ని అవసరం ఉన్న చోట హైస్కూల్‌గా మార్చాలని అవసరం లేని చోట ప్రాథమిక పాఠశాలలుగా డిగ్రేడ్ చేయాలని అన్నారు.

రాష్ట్ర కార్యదర్శి కే.సోమశేఖర్ మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని ,పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ,ప్రభుత్వ పాఠశాలలో నమోదు శాతాన్ని పెం చడం వల్ల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

ఈ సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల ప్రధాన కార్యదర్శులు పెండెం రాజు, సి.సుజన్ ప్రసాదరావు, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.అన్నాదేవి, ఎస్.జ్యోతి, జిల్లా కోశాధికారి ఏ.రావు, జిల్లా కార్యదర్శులు మల్లిక్, కే మోజెస్, సిహెచ్ లింగారావు, కే.రమేష్, కే.సదానందం, బి.వెంకటేశ్వర రావు, కే.రవీందర్, జీ.కరుణాకర్, ఎస్.శ్రీ నివాస్, సత్యనారాయణ,మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

అనుమతి వున్న తుపాకులు అప్పగించాలి

- వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

అనుమతి వున్న తుపాకులను వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్‌లలో అప్పగించాలని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. పార్లమెంటు ఎన్నికల తేదీలను ఎన్నికల కమిషనర్ ప్రకటించడంతో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా పోలీసులు తీసుకునే ముందస్తు చర్యల్లో భాగంగా ఆయుధాల చట్టాన్ని అమలు చేయడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతి వున్న వ్యక్తులు, సంస్థలు వారి వద్ద వున్న తుపాకులను వెంటనే పోలీసుస్టేషన్‌ల్లో అప్పగించాలన్నారు. ఈ ఉత్తర్వులు ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 201 అనుమతి వున్న తుపాకులు ఉన్నాయని హన్మకొండ జిల్లాలో 131, వరం గల్ జిల్లాలో 52, జనగామ జిల్లాలో 18 వున్నాయన్నారు. ఈ తుపా కులను పోలీసు స్టేషన్‌లలో అప్పగిస్తే, ఎన్నికల అనంతరం తిరిగి ఇస్తామన్నారు. జాతీయ బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే భద్రతా సిబ్బంది, గార్డు డ్యూటీలో వున్న వారికి మినహాయింపు వుంటుందన్నారు.

నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పుట్టపాక రవి



నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పుట్టపాక రవి ఎన్నికయ్యారు. గురువారం కోర్టు ఆవరణంలో బార్ అసోసియేషన్ 2024-25 సంవత్సరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పుట్టపాక రవి, ఉపాధ్యక్షులుగా చిలువేరు కిరణ్ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా బొట్ల పవన్, నాగుల రమేష్, కంసానీ అశోక్, కోశాధికారి పోనుగోటి అజయ్, ఈసీ మెంబర్‌లుగా తిరుమల్ చౌహాన్, బొడ్డుపెల్లి అజయ్, మంకాలి ప్రభాకర్, నందగిరి రజనీకాంత్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్ తెలిపారు. నూతన కార్యవర్గాన్ని న్యాయవాదులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

భక్తి పారవ్యశ్యానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

నవతెలంగాణ-వరంగల్

భక్తి పరవశానికి ప్రతీకగా గుడ్ ఫ్రైడే సంతరించుకొన్నది. గ్రేటర్ వరంగల్ పరిధిలో లేబర్ కాలనీ తెలుగు బాప్టిస్ట్ చర్చ్, దేశాయి పేట తెలుగు బాప్టిస్ట్ చర్చ్, కరుణపురంలోని గెచ్చుమనే ప్రార్థన మందిరం వంటి పలు ప్రాంతాలలో ఉన్న ప్రార్థన మందిరంలో ఎలాంటి ఆర్భాటాలు లేకుండా గుడ్ ఫ్రైడే ను నిర్వహిస్తారు.మానవాళి చేసిన పాపాల కోసం యేసు క్రీస్తు సిలువపై ప్రాణాలు అర్పించార ని. తిరిగి మూడో రోజు సమాధి నుంచి లేచాడని భక్తుల నమ్మకం. పొరుగువారిని ప్రేమించాలని వారి తప్పులను క్షమించాలంటూ తాను భూమిపై జీవించిన రోజుల్లో బోధనలు చేశారు. క్రైస్తవ మత విశ్వాసం ప్రకారం యేసుక్రీస్తు శుక్రవారం సిలువ వేయబడ్డాడని బైబుల్ చెప్పుతున్నది.యేసుక్రీస్తు పునరుత్థానం లేదా ఆయన తిరిగి లేచారని నమ్ముతూ క్రైస్తవులు నిర్వహించే ఈస్టర్ ఆదివారానికి కేవలం రెండు రోజుల ముందు గుడ్? ఫ్రైడే వవస్తుం ది. ఏసుక్రీస్తు చివరి సారిగా చేసిన విందును గుర్తు చేస్తుంది. ఇవి లెంట్ డేస్ కావడంతో క్రైస్తవులు వేడుకలు, ప్రత్యేక విందులు చేసుకోరు. చాలా మంది కఠినమైన ఉపవాసాలు చేస్తారు. మాంసాన్ని ముట్టరు. గుడ్ ఫ్రైడే రోజున ఏసు క్రీస్తు ప్రభువుల వారు శిలువ లో పలి కిన ఏడు మాటల గురించి ఏడుగురు ఒక్కోకరు ఒక్కమాట గురించి బోధిస్తారు.

ఎస్ఎఫ్ఐ 36వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- సంఘం జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్



నవతెలంగాణ-పర్వతగిరి

ఏప్రిల్ 3,4 తేదీల్లో జరిగే ఎస్ఎఫ్ఐ 36వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని స్థానిక మోడల్ స్కూల్/జూనియర్ కళాశాల ముందు గురువారం విద్యార్థులతో కలిసి మహాసభల వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాసభలు జిల్లా కేంద్రంలోని శివనగర్ రఘునాథ్ భవన్ స్థానిక ఎస్ఎఫ్ఐ ఆఫీసులో ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం విద్యా వ్యవస్థను కాపాడుకోవడం కోసం విద్యార్థులు భవిష్యత్తు పోరాటాలకు పునాదులను వేసే విధంగా ఈ మహాసభ జరుగుతుందని అన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమంలో ముందుండి సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ప్రభుత్వ విద్యావ్యవస్థ పరిరక్షించాలని, సంక్షేమ హాస్టల్స్, గురుకుల పాఠశాలలో మెరుగైన సౌకర్యం కల్పించాలని, స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని అధిక ఫీజులను అరికట్టాలని, విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యనందించాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విద్యారంగానే పూర్తిగా విస్మరించి విద్యను ప్రైవేటీకరించాలని చూస్తుందని విమర్శించారు. ప్రభుత్వ యూనివర్సిటీలకు నిధులు తగ్గించి విద్యారంగంలో మూఢవిశ్వాసాలు మూఢనమ్మ కాలు, జ్యోతిష్య శాస్త్రాలను జొప్పించే ప్రయత్నం చేస్తుందన్నారు. అలాగే కేంద్ర బడ్జెట్లో విద్యా రంగానికి 10శాతం రాష్ట్రబడ్జెట్లో 30శాతం నిధులు కేటాయించాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ 36వ జిల్లా మహాసభలకు మేధావులు ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు యుగేందర్, వెంకట్, గణేష్, వంశీ, దిలీప్, మణికుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

55వ డివిజన్‌లో మునిసిపల్ నిబంధనలు బేఖాతరు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

55వ డివిజన్ భీమారంలోని కల్లు మండవా నుండి కోమటిపల్లి పోయే రోడ్డులో మున్సిపల్ నిబంధనలకు వ్యతిరేకంగా ఏ మాత్రం సెట్‌బ్యాక్ లేకుండా ముందుకు జరిగి ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. మున్సిపల్ నిబంధనలు తుంగలో తొక్కుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. స్థానిక వార్డుఅధికారులు, రెవెన్యూ అధికారులు, బిల్‌కలెక్టర్‌లు చూసిచూడనట్లు వ్యవహరిస్తుండడం వల్లనే ఈ పరిస్థితి ఇలా తయారైందని దుయ్య బడుతున్నారు. అక్రమ ఇళ్ల నిర్మాణాలపై చర్యలు తీసుకోకుంటే భవిష్యత్‌లో ఇబ్బందులు తప్పవు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నవతెలంగాణ
హనుమకొండ
2
శుక్రవారం | మార్చి 29, 2024 | www.navatelangana.com

పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలి : సీపీఐ



నవతెలంగాణ-దామెర

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులనే గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. గురువారం మండల సమితి సమావేశం కొట్టేపాక రవి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా బిక్షపతి హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత పదేళ్లుగా సంవత్సరానికి 2 కోట్లఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఉన్న ఉద్యోగాలనుతొలగిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు దేశాన్ని దోచిపెడుతూ లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తూ ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా మరిచిందని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ రోజురోజుకు దిగజారుతున్నదని, మరో పక్క ఆకలిచావులు దారిద్ర్యరేఖకు దిగువన 40కోట్ల మంది ప్రజలు జీవిస్తున్నారన్నారు. వ్యవసాయ రైతుల, రైతుకూలీల సమస్యలు నిరంతరం ఎక్కువవుతున్నాయని ఉద్యోగాలు రాక నిరుద్యోగ ఆర్థిక వ్యవస్థ రోజురోజుకు పెరుగుతుందన్నారు. దేశంలో ఆదివాసులు, గిరిజన, ముస్లిం, మైనారిటీ వర్గాల క్రిస్టియన్‌లపై దాడులు పెరుగుతున్నాయన్నారు. వీటిని అదుపు చేయడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. దేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతూ పాలనను కొనసాగిస్తున్నాయన్నారు. ప్రజలు వీటిని గమనించి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించి ఇండియా కూటమి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దామెర మండల కార్యదర్శి అంబి సాంబయ్య, కోశాధికారి గొలుసుల దేవేందర్, ఎడ్ల మంజుల, దండు భాస్కర్, అమ్మ సాంబయ్య, శివకుమార్, కృష్ణయాదవ్, గంధంశోభ,జయ, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ రామకృష్ణకు ఎంపీ టికెట్ ఇవ్వాలి

నవతెలంగాణ-హన్మకొండ



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రామకృష్ణకు ఎంపీ టికెట్ కేటాయించాలని ట్రైసిటీ క్రిస్టియన్స్ ఫెలోషిప్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. గురువారం వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ పాస్టర్ ఐజాక్, ఉపాధ్యక్షులు రెవరెండ్ పాస్టర్ జోసఫ్ ప్రభాకర్‌లు, ఉమ్మడి వరంగల్ జిల్లా ట్రైసిటి క్రిస్టియన్ ఫెలోషిప్, ఆల్ క్రిస్టియన్ అసోసియేషన్స్ సంయుక్తంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించాలని ఏఐసీసీ పెద్దలు సోనియాగాంధీ, మల్లికార్జునఖర్గే, రాహుల్‌గాంధీ,ప్రియాంకగాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సురేఖ, సీతక్కలకు విజ్ఞప్తి చేశారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో 3.5 లక్షల ఓట్లు దళిత క్రైస్తవులవి వున్నాయని రామకృష్ణకు టికెట్ ఇస్తే అందరం కలిసికట్టుగా ప్రచారం చేసి గెలిపిస్తామన్నారు. పెరుమాండ్ల రామకృష్ణ పేదల డాక్టర్‌గా, విద్యావంతుడిగా పేరు తెచ్చుకున్నాడని గత ప్రభుత్వంలో అక్రమాల మీద గత ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజలకు చేరువలో ఉన్నాడన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సెక్రటరీ సువర్ణరాజ్, జాయింట్ సెక్రెటరీ ఎంవి.లాజరెస్ (సిబిసి), జాయింట్ సెక్రెటరీ తాళ్ల పెళ్లి ప్రసంగి, ఈసీ మెంబర్ రెవరెండ్ యూ.డేవిడ్, పాస్టర్ సంతోష్‌లు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్లను సందర్శించిన ఏసీపీ

నవతెలంగాణ-కమలాపూర్



పోలింగ్‌స్టేషన్లలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కాజీపేట ఏసీపీ పుప్పాల తిరుమల్ అన్నారు. గురువారం మండలంలోని కమలాపూర్, ఉప్పల్, కన్నూర్ గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ స్టేషన్లలో కాంపౌండ్‌వాల్, గేట్, నీటి వసతి, మరుగుదొడ్లు, విద్యుత్ సరిగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు తగు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌ను సందర్శించి ఎన్నికల గురించి పోలీస్ స్టేషన్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ హరికృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకంతో రైతులకు లాభం

- ఎస్సార్ ఎంటమాలజి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లాల్ సింగ్ రాథోడ్

నవతెలంగాణ-హసన్‌పర్తి



రైతులు వ్యవసాయంతో పాటు ప్రత్యామ్నాయంగా తేనెటీ గల పెంపకాన్ని చేపట్టి అదనపు ఆదాయాన్ని పొందవచ్చనిఎస్సార్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎంటమాలజి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లాల్ సింగ్ రాథోడ్ అన్నారు. మండలంలోని గంటూరుపల్లిలో ఎస్సార్ వ్యవసాయ విశ్వ విద్యాలయ బీయస్సీఫైనల్ ఇయర్ విద్యార్థులు గ్రామ క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. గ్రామ క్షేత్ర ప్రదర్శనలో భాగంగా రైతులకు తేనెటీగల పెంపకంపై అవగాహన కల్పించారు. తేనెటీగల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటిపెంపక విధానం పై రైతులకు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ లాల్ సింగ్ రాథోడ్ మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటల ఉత్పత్తుల పై రైతులు దృష్టి సారించాలన్నారు. పంట మార్పిడి విధానం ద్వారా రైతులు ఆయా పంటల దిగుబడులను పెంచుకోవచ్చని అన్నారు. పంటలలో వచ్చే తెగుళ్లను ప్రాథమిక దశలో గుర్తించి వాటికి తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయంతో పాటు తేనెటీగల పంపకంలో సరైన మెళకువలు చేపట్టి లాభదాయకమైన దిగుబడులు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పి.ఆశ్రిత, ఎల్.సుప్రియ, టి.వాహిని, వై.కుందన, ఎమ్.లక్ష్మి ప్రసన్న, మేఘన, రైతులు వర్ధ సుధాకర్‌రెడ్డి, సమ్మిరెడ్డి, ఉమా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రవి, విజేందర్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సహకారంతో మరింత అభివృద్ధి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



రైతుల సహకారంతో విశాల సహకార సంఘంను మరింత అభివృద్ధి చేస్తానని శ్రీపతి రవీందర్ గౌడ్ అన్నారు. గురువారం మహాసభ జరిగింది. రైతులతో ఆయన మాట్లాడుతూ గత పాలకవర్గంలో కనీసం సున్నంవేయలేని పరిస్థితి, రూ.2.52 కోట్ల నిధుల దుర్వి నియోగం, ఉండగా, తాము చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టామన్నారు. రైతుల సహకారంతో గత అప్పులని తీర్చివేసి, కోటి రూపాయలతో, శీతల వాటర్ ప్లాంట్, నిర్మించుకున్నమన్నారు. అదేవిధంగా మండలంలోని రైతుల వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి మార్కెట్కు పంపించామన్నారు. రైతులకు రెండు పంటలకు సరిపడా ఎరువుల బస్తాలు అందించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, లోకిని సూరయ్య, మంతుర్తి సమ్మయ్య రమేష్, శ్రీనివాస్, సీఈఓ తిరుపతి, హింగే శివుడు పాల్గొన్నారు.

బెల్టుషాపులపై టాస్క్‌ఫోర్స్ దాడులు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న దృష్ట్యా మండలంలోని పలు గ్రామాల్లో విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్టుషాపులపై టాస్క్‌ఫోర్స్ అధికారులు, స్థానిక పోలీసులు మూకుమ్మడిగా దాడులు నిర్వహిస్తున్నారు. మండలంలోని ఆరెపల్లిలో బుధవారం రాత్రి బెల్ట్ షాపులో తనిఖీలు చేసి రూ.10,800లు విలువచేసే మద్యం స్వాధీనం చేసుకొని షాపు నిర్వాహకుడు ఎలిగేటి రమేష్‌పై కేసునమోదు చేశారు. అలాగే గురువారం ఉదయం నుండి దామెరలోని బెల్ట్ షాపులపై దాడులు చేసి రూ.30వేల మద్యాన్ని పట్టుకొని నిర్వాహకులు భాస్కర్, రాజిరెడ్డిలపై కేసునమోదు చేశారు. కేశవాపూర్‌లో మోడం శ్రీనివాస్, సయ్యద్ చాంద్‌ల షాపుల్లో రూ.25వేల మద్యాన్ని, గోపాల్ పూర్‌లో రూ.4వేల మద్యాన్ని పట్టుకొని కంచర్ల కమలాకర్‌పై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎస్సై గోదారి రాజుకుమార్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



ఏప్రిల్ 1న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ 1న ప్రారంభించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో యాసంగి 2023-24 సంవత్సరంలో ధాన్యం కొనుగోళ్లపై వివిధ శాఖల అధికారులు, ధాన్యం కొనుగోళ్లను చేపట్టే మహిళా సమాఖ్య సంఘాల ప్రతినిధులు, ధాన్యం తరలించేందుకు సంబంధించిన లారీఓనర్ల సంఘం, రైస్‌మిల్లర్లతో సన్నాహక సమావేశాన్ని జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 1న జిల్లాలోని ప్రతీమండలంలో ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలు నిర్వహించాలన్నారు. ధాన్యంకొనుగోలు అంశంపై శిక్షణ కార్యక్రమం కూడా ఇవ్వడం జరుగుతుంద న్నారు. ఏప్రిల్, మేనెలల్లో అన్నిచోట్లా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి కొనుగోళ్లను పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అందుబాటులో తాగునీటి సౌకర్యంతో పాటు వైద్య సదుపాయం అందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. వేసవికాలం దష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నీడఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 146 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్ల చేపట్టనున్నట్లు తెలిపారు. శుభ్రం చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని రైతులకు సూచించారు. ఏరోజు రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అదేరోజు నమోదు చేయాలన్నారు.

అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఐదు రోజుల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రారంభం కానున్నాయని అన్నారు. కల్లాల వద్దనే ధాన్యం ఆరబోసుకుని తేమశాతం లేకుండా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి వసంత లక్ష్మి, డీఆర్డీవో నాగపద్మజ, పౌర సరఫరాల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ మహేందర్, జిల్లా సహకార అధికారి నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ జెడి రవీందర్‌సింగ్, ఏడీఏ దామోదర్ రెడ్డి, ఏసిఎస్ఓ నరసింహారావు, లీగల్ మెట్రాలజీ, మార్కెటింగ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలి.

కస్టమ్ మిల్లింగ్ రైస్(సిఎంఆర్) లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో సిఎంఆర్ లక్ష్యాలు పూర్తి చేయడంపై రైస్ మిల్లుల యజమానులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ మిల్లర్లు రోజువారి లక్ష్యాన్ని పూర్తి చేస్తేనే నిర్దేశించిన గడువు వరకు సీఎంఆర్‌ను పూర్తి చేయవచ్చునన్నారు. సీఎంఆర్ లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తిచేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారని పేర్కొన్నారు. సీఎంఆర్ లక్ష్యాన్ని పెండింగ్లో లేకుండా చూసుకోవాలని మిల్లర్లకు కలెక్టర్ సూచించారు.

జిల్లాలోని వివిధ రైస్‌మిల్లుల యజమానులను నిర్దేశిత సీఎంఆర్ కెపాసిటీ, దానిని ఎప్పటిలోగా పూర్తి చేస్తా రని వివరాలను జిల్లా కలెక్టర్ రైస్‌మిల్లుల యజమానులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఎఫ్‌సీఐ వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డీఎస్ఓ వసంతలక్ష్మి, డిఎం మహేందర్, ఏసీఎస్ఓ కేవైఎల్.నరసింహారావు, సివిల్ సప్లై డీటీలు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

గుట్టలను దోచుకునే దొంగల భరతం పడతా : ఎమ్మెల్యే జీఎస్ఆర్

- కొడంగల్ తరహాలో గాంధీనగర్‌లో ఇంటిగ్రేటెడ్ భవనాలు
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా



నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని గ్రామాలలో ఉన్న గుట్టలను, పేదల భూములను గత ప్రభుత్వంలోని నాయకులు కబ్జాలు చేశారని వాటిని గుర్తించి దొంగల భరతంపట్టి ప్రభుత్వ భూమి పేదలకు అందేలా చర్యలు తీసుకుంటానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే జిఎస్ఆర్ మాట్లాడుతూ మండలంలో అపార ఖనిజ సంపద ఉందని, ఆసంపదను కాపాడతానని, సంపద నుండి వచ్చే సిఎస్ఆర్, డిఎంఎఫ్‌టి నిధులను నియోజకవర్గంలో ఖర్చుచేసేలా చర్యలు తీసుకుంటానన్నారు. భూపాలపల్లి జిల్లాలోని గాంధీనగర్ గుట్టల్లో కొందరు నాయకులు కాజేయగా, అధికారులతో భూమిని కాపాడానని, కొడంగల్ తరహాలో 200 కోట్లతో విద్యార్థుల చదువుల కోసం ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలలో ఇప్పటికే ఐదు పథకాలను అమలు చేస్తామని గుర్తు చేశారు. అధిక వర్షాలతో భూపాలపల్లి నియోజకవర్గంలో 124 చెరువులకు నష్టం వాటిల్లగా, సీఎం దృష్టికి తీసుకెళ్లి 122 చెరువుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసామని, వానకాలం పంటల వరకు శాశ్వత పనులు చేస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు కష్టపడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి సీఎంకుకానుకగా ఇవ్వాలన్నారు.ఢిల్లీలో రాహుల్ గాంధీని ప్రధానిగా తీసుకురా వాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన ప్రతి కార్య కర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని స్పష్టం చేశారు.

పార్టీలో చేరిన మాజీ సర్పంచులు

మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు గోలి మాధురి మహేందర్ రెడ్డి, సామల సౌమ్యమధుసూదన్, గుర్రం రవీందర్, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి కుమారస్వామి, బేతు ఆదిరెడ్డి, పల్లె బుచ్చిరెడ్డి, పల్లె జలంధర్‌రెడ్డి, అన్నబోయిన రాజకుమార్, అల్లం తిరుపతి, గుర్రంసుధాకర్, మామిడి శంకర్, భద్రయ్య తిరుపతి, పెండ్యాల సారంగపాణి, చేనేత సహకార సొసైటీ అధ్యక్షుడు దాసరి కుమారస్వామితో పాటు 200 మంది ఎమ్మెల్యే జిఎస్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు దుబాసి కష్ణమూర్తి, చిందం రవి, మత్స్య సొసైటీ చైర్మన్ గండి రాజమౌళి, బాసాని శాంత రవి, తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్య అభివృద్ధిలో సాంకేతిక తోడ్పాటు

- కేయూ మాజీ వీసీ వెంకటరత్నం



నవతెలంగాణ-సుబేదారి

వాణిజ్య అభివృద్ధిలో సాంకేతిక విజ్ఞానం ఎంతగానో ఉపయోగ పడుతుందని, సాంకేతిక విప్లవం ప్రపంచ రూపురేఖలను మార్చి వేసిందని, నేడు టెక్నాలజీ అనేకరంగాల అభివృద్ధికి మార్గదర్శకంగా దోహదపడుతుందని కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వెంకటరత్నం అన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వాణిజ్యశాస్త్రం, స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో 'ఫినిటెక్ రెవల్యూషన్' అనే అంశంపై గురువారం సాయంత్రం నిర్వహించిన రెండురోజుల జాతీయసదస్సు ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటరత్నం ఈ సందర్భంగా మాట్లాడుతూ టెక్నాలజీ అభివృద్ధితో ప్రపంచ వర్తక వాణిజ్యం సులభతరమైతుందని, కొనుగోలు విధానం పూర్తిగా ఆన్లైన్లోనే కొనసాగుతుందన్నారు. ఇదిమారిన ప్రపంచానికి అత్యవసర వస్తువుగా మారిందన్నారు.ఈకార్యక్రమంలో కేయూ మాజీరిజిస్ట్రార్ ప్రొఫెసర్ సాయిలు మాట్లాడుతూ కోవిడ్ వచ్చిన తర్వాత వర్చువల్ సెమినార్లు నిర్వహించడం పరిపాటిగా మారిందని, అయితే టెక్నాలజీ వినియోగంతో ఆన్లైన్ సదస్సులు నిర్వహించడం మనం గమనించదగ్గ విషయమన్నారు.

యుజిసి కో-ఆర్డినేటింగ్ ఆఫీసర్ ప్రొఫెసర్ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశం ఐదవ ఆర్థికశక్తిగా ఎదగడానికి టెక్నాలజీ కొంతవరకు కారణమన్నారు. 2030 నాటికి పూర్తిగా జీరో రూపీతో పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో బిజినెస్ కొనసాగే అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడుకున్న సమాజం పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే తమ నిత్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. సెమినార్ డైరెక్టర్ డాక్టర్ కనకయ్య మాట్లాడుతూ ఈ రెండు రోజుల జాతీయ సదస్సులో పాల్గొన్న 60 మంది పరిశోధన పత్రాలను సమర్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్లు ప్రొఫెసర్ రాజిరెడ్డి, ప్రొఫెసర్ సక్రియ, ప్రొఫెసర్ కష్ణమాచారి, పీజీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వరలక్ష్మి మాట్లాడుతూ ఫైనాన్స్ విభాగం ప్రపంచాన్ని శాసించే స్థాయిలో ఎదిగిందన్నారు. మార్కెట్లో ఏ వస్తువు కొనాలన్నా జీరో బడ్జెట్‌తో కొనుగోలు చేయవచ్చు అన్నారు, ఫైనాన్స్ కంపెనీలు, వ్యాపార రంగం ఒకరినొకరు కో-ఆర్డినేషన్‌తో ప్రపంచాన్ని ఆర్థికశక్తిగా రూపొందించుటకు కషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కృష్టారెడ్డి, ప్రొఫెసర్ రాజేందర్, ప్రొఫెసర్ అమరవేణి, డాక్టర్ ప్రగతి, డాక్టర్ సాయిచరణ్, డాక్టర్ రజని, డాక్టర్ సురేష్ , డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ సునీత డాక్టర్ సరిత, డాక్టర్ రమాదేవి, డాక్టర్ నిరంజన్, డాక్టర్ నరేందర్ డాక్టర్ జోష్న , పిఆర్ఓ డాక్టర్ ఆదిరెడ్డి, పరిశోధకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ రోజున ప్రిసైడింగ్ అధికారుల బాధ్యతలు కీలకం



నవతెలంగాణ-సుబేదారి

పోలింగ్ జరిగే రోజున ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల బాధ్యతలు కీలకమని మాక్ పోల్ మొదలుకొని పోలింగ్ ప్రక్రియ మొత్తం పూర్తయ్యేంతవరకు ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండేవిధంగా శిక్షణ కార్యక్రమాల్లో మాస్టర్ ట్రైనర్లు తెలియజేయాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణకు సంబంధించిన అన్ని నియమనిబంధనలను గురించి మాస్టర్ ట్రైనర్లు క్షుణ్ణంగా తెలియజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మాస్టర్ ట్రైనర్లకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ స్థానం పరిధిలోని ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు చైతన్య డిగ్రీ కళాశాలలో మార్చి 31, ఏప్రిల్ 1,2 తేదీల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. పరకాల నియోజకవర్గానికి సంబంధించి ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఏప్రిల్ 1, 2 తేదీల్లో పరకాల లోని పాలిటెక్నిక్ కళాశాలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో జిల్లాలోని రెండు నియోజకవర్గాలైన వరంగల్ పశ్చిమ, పరకాలలో కొన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించినట్లు తెలిపారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో రెండు నియోజకవర్గాలలోని అన్నీ పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ రోజున వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం 12 దరఖాస్తు పత్రంతోపాటు ఓటరు గుర్తింపు (ఎపిక్)కార్డు జిరాక్స్ ను జతపరచాలని తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ నిర్వహణలో అధికారులు పాటించాల్సిన నియమ నిబంధనల గురించి మాస్టర్ ట్రైనర్లకు భాస్కర్ రెడ్డి, తదితరులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణనిచ్చారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్‌రెడ్డి, డిఆర్ఓ వైవి.గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ నారాయణ, డిఇఓ డాక్టర్ అబ్దుల్ హై, మాస్టర్ ట్రైనర్లు సుధాకర్ రెడ్డి , కుమార్, నరేందర్ రెడ్డి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న ఎర్రగట్టు వెంకన్న జాతర

- నాలుగవ రోజు శ్రీవారికి ఘనంగా క్షీరాభిషేకం
- చివరి రెండు రోజులలో భక్తుల సంఖ్య పెరిగే అవకాశం
- ఈ సారీ జాతర ఆదాయం అంతంత మాత్రమే..?



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి, భీమారం గ్రామాలు ఉమ్మడిగా నిర్వహించే శ్రీఎర్రగట్టు వెంకన్న జాతర ఉత్సవ వేడుకలు శుక్రవారం ఐదవ రోజుతో ముగియనున్నాయి. హోళీ పర్వదినం నుంచి ఐదురోజుల పాటు జరిగే ఉత్సవాలలో భాగంగా హోళీ పర్వదినం మొదటిరోజు సోమవారం రాత్రి హసన్‌పర్తి, భీమారం గ్రామాల నుంచి అలివేలు మంగమ్మపద్మావతి సమేత శ్రీనివాసుడి ఉత్సవమూర్తులు గుట్టకుచేరాయి. అనంతరం విశ్వక్‌సేనా సేవా సమితి కళ్యాణ మండపంలో నిర్వహించిన శ్రీవారి కళ్యాణంతో జాతరవేడుకలు ప్రారంభయ్యాయి. రెండవ మంగళవారం చిన్న రథ చక్రాల బండ్లప్రదర్శణ, మూడవరోజు బుధవారం విశేషపూజ, కుంకుమార్చన, ప్రసాద వితరణ, నాలుగవరోజు గురువారం శ్రీవారి క్షీరాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో కిషన్‌రావు నేతృత్వంలో 14 మంది ఆలయ ధర్మకర్తల సమక్షంలో ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం పార్థసారదాచార్యులు, ఆరుట్ల శ్రీనాథచార్యులు, శ్రీధరాచార్యులు స్వామివారికి ఘనంగా క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో విశ్వక్‌సేనా సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సంజీవ్, రామక్రిష్ణ, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆరెల్లి వెంకటస్వామి, కనపర్తి రాజు, వింజమూరి రమణ, వేల్పుల సదానందం, ఆరెల్లి శ్రీనివాస్, పెద్దమ్మ సురేష్, జన్ను శైలజ, నరోత్తంరెడ్డి, సాయిచరణ్‌పటేల్, అశోక్‌కుమార్, సంగాల ప్రశాంత్‌కుమార్, చల్ల సుమంత్‌యాదవ్, అటికం శ్రీనాథ్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న ఎర్రగట్టు వెంకన్న జాతర

హోళీ పర్వదినంతో ప్రారంభమై ఐదు రోజుల పాటు జరిగే శ్రీఎర్రగట్టు వెంకన్న జాతర వేడుకలు శుక్రవారంతో ముగియనున్నట్లు ఈవో కిషన్‌రావు తెలిపారు. ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వరస్వామి ఆలయంలో కొలువుదీరిన అలివేలు మంగమ్మపద్మావతి సమేత శ్రీనివాస్ ఉత్సవ మూర్తులు శుక్రవారం సాయంత్రం పెద్ద రథ చక్రాల బండి మీద హసన్‌పర్తి, చిన్న రథచక్రాల బండి మీద భీమారం గ్రామాలకు మేళతాళాలతో ఊరేగింపుగా తరలివెళ్లనున్నట్లు తెలిపారు. ఉత్సవ మూర్తులను చేర్చేందుకు అన్నిరకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఐదురోజులపాటు జరిగే ఉత్సవాలలో మొదటి రోజు శ్రీవారి కళ్యాణానికి పెద్ద ఎత్తున భక్తులు తరలిరాగా మిగతా మూడు రోజులు భక్తుల సంఖ్య అంతంత మాత్రమే ఉండడంతో ఈ సారి జాతర ఆదాయం ఆశించిన మేరకు ఉండకపోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం ఎర్రగట్టు వెంకన్నను దర్శించుకునేందుకు పెద్దఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు. ఈ జాతరలో ఏ మేరకు హుండీ ఆదాయం పెరగనుందో వేచి చూడాలి.

వావ్ హెల్త్ కంపెనీ వారి ఆరోగ్య సేవలు ప్రారంభం



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండలంలోని గూడూరు గ్రామంలో వావ్ హెల్త్ కంపెనీ వారి ఆరోగ్య సేవలను కంపెనీ ఫౌండర్ షేక్ హుస్సేన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు మనం తీసుకునే ఆహారంలో వివిధ రకాల రసాయనాల ప్రభావం పరోక్షంగా సమ్మేళనంమై ఉందని వారు అన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన లేకపోవడంతో అనారోగ్యానికి గురవుతున్నారని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం సమాజంలో ప్రజలు ముఖ్యంగా ఊబకాయ (శరీరంలో క్రొవ్వు అధిక) బారిన పడుతున్నారని, వావ్ ఆరోగ్య సంస్థ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి వారి ఆరోగ్యం మెరుగుపడుటకు దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. ఏప్రిల్ 10 నుండి గూగుల్ ప్లే స్టోర్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు బాడిశ్ ప్రవీణ్ కుమార్, బి. జాహ్నవి, సైదా, సరస్వతి, మంద బాబు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

3

జనగామ

శుక్రవారం | మార్చి 29, 2024 | www.navatelangana.com

బాలయేసులో ప్రత్యేక ప్రార్థనలు



నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గుడ్ ఫ్రైడే వారంలో ముందు పవిత్ర గురువారం సందర్భంగా ఫాదర్ దిలీప్ కూమర్ ఆధ్వర్యంలో ఫాదర్ ఫ్రాన్సిస్ జాన్ విద్యార్థులకు పాదశుద్ధీకరణ చేయడం జరిగింది. ఏసు చనిపోవడంకు ముందు ప్రపంచం మొత్తం ప్రేమానురాగాలతో జీవితం గడపాలని అన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు మాట్లాడుతూ విశ్వశ్రేయస్సు తమ యొక్క ఆకాంక్ష అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బాలికల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

- అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సందీప

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

బాలికలు ఆరోగ్యంగా ఉండాలని చక్కగా చదువుకోవాలని వారి పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ సందీప అన్నారు. గురువారం జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ, బాల సదన్ చిల్డ్రన్స్ హోమ్‌లో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ సందీప బాలల హక్కులు, బాధ్యతలు గురించి వివరించారు. బాలికలను ఉద్దేశిస్తూ ఆరోగ్యంగా ఉండాలని, చక్కగా చదవాలని, పిల్లలపై ఎవరైనా కఠినంగా ప్రవర్తిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాలికలతో అనేక విషయాలపై అడిగి తెలుసుకున్నారు. బాలాసదన్‌లో ఉన్న బాలికలు చక్కటి పాటలు పాడి వినిపించారు. పిల్లల భోజన వసతులు ఎలా ఉన్నాయని పరిశీలించారు. కిచెన్, బాలికల వసతి రూమ్‌లను, సీసీ కెమెరాలు పరిశీలించారు. అక్కడి బాలికలకు ఏదైనా సమస్యలు వస్తే వారి తల్లిదండ్రులకు గాని ఉపాధ్యాయులకు గాని తెలియజేయలేని సమస్యలుంటే తనకు తెలియజేయవలసిందిగా తెలిపారు. ఎప్పుడు మీకు అందుబాటులోనే ఉంటామని హామీ ఇచ్చారు.చివరిగా బాలికలకు బిస్కెట్స్, ఐస్ క్రీమ్లను పంచారు. ఈ కార్యక్రమానికి బాల సదన్ ప్రిన్సిపాల్ వెరోనిక, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రవీంద్ర, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జోష్న, అసిస్టెంట్ లీగల్ ఎయిట్ కౌన్సిల్ శ్రీహరి గారు తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు 99.91 శాతం హాజరు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా 41 కేంద్రాల్లో జరిగిన 10వ తరగతి పరీక్షకు గురువారం 99.91 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాము ఒక ప్రకటనలో తెలిపారు. 6698 మంది విద్యార్థులకు గాను ఆరుగురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు, 6692 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు పేర్కొన్నారు. ప్రైవేటు విద్యార్థుల్లో ఐదుగురు విద్యార్థులకు గాను ఇద్దరు గైర్హాజర్ కాగా ముగ్గురు పరీక్ష రాసినట్లు తెలిపారు. నర్మెట్ట, తరిగొప్పుల, చిలుప్పూరు తదితర ఐదు పరీక్షా కేంద్రాలను పరిశీలించినట్లు చెప్పారు. ఆరవ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు.



ఓబీసీ మండలాధ్యక్షులు రమేష్‌కు సన్మానం

నవతెలంగాణ-లింగాలఘనపురం

స్టేషన్‌ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగపురం ఇందిర ఆశీస్సులతో ఓబీసీ మండల్ ప్రెసిడెంట్‌గా నియమించబడిన బండ రమేష్‌ని పటేల్ గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం అభినందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్నాల బుచ్చిరెడ్డి, యూత్ అధ్యక్షుడు కూస రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు పెండ్లి శివ కుమార్, యూత్ ఉపాధ్యక్షుడు దేవరాయ సంపత్, యూత్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల నాగేష్,యూత్ సభ్యులు బండ అరుణ్, కుస రాజు, కార్తిక్, అశోక్, హరిష్, కుమార్, అమరేంధర్, వెంకటేష్, జ్ఞానేందర్, పురిశీ, అరుణ్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-బచ్చన్నపేట

జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మల్లవరం అరవింద రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కేసిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ మల్లవరం దివ్య అరవింద్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి, బచ్చన్నపేట మండల ఇంచార్జ్ నూకల బాల్రెడ్డి, జంగిటి విద్యనాథ్, మేకల రాజు, వేముల వెంకట్ గౌడ్, మాసాపేట రవీందర్ రెడ్డి, దిడిగా రమేష్ తదితర జనగామ నేతలు పాల్గొన్నారు.

అరూరిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-దేవరుప్పుల

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు కనీసం ఓటు అడిగే అర్హత లేదని, కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణ మాఫీచేస్తా అని కాంగ్రెస్ గద్దెనెక్కిందని, బీఆర్ఎస్ నాయకుల అహంకార ధోరణికి ప్రజలు సరైన బుద్ధి చెప్పారని అందుకే బిజెపికి ఓటు వేసి ఓరుగల్లు గడ్డపై కషాయం జెండాను ఎగురవేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ అన్నారు. కాంగ్రెసు ప్రభుత్వం రైతుల పొలాలకు నీళ్ళు అందిచాక పంట పొలాలు ఎండి పోతుంటే కనీసం రైతులను పట్టించుకునే నాధుడు లేదని పార్లమెంట్ ఎన్నికలలో ఓట్లు అడిగితే రైతులే తగిన బుద్ధి చెప్పుతారన్నారు. గతంలో బీఆర్ఎస్ తొమ్మిదిన్నర సంవత్సరాలు పాలించి ప్రజాధనాన్నీ సర్వ నాశనం చేసిందన్నారు. వరంగల్ పార్లమెంటు అభ్యర్థిగా ఆరూరి రమేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

మండల జనరల్ సెక్రటరీగా దేవా

నవతెలంగాణ-గార్ల

బీజేపీ పార్టీ మండల జనరల్ సెక్రటరీగా గుగులోత్ దేవాను నియమించినట్లు అ పార్టీ మండల అధ్యక్షులు జంపాల శ్రీను వెల్లడించారు. స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన నాయకులు, కార్యకర్తల సమన్వయ కమిటీ సమావేశంలో బిజెపి పార్టీ మండల కమిటీ సభ్యులకు పదవీ బాధ్యతలను అప్పగించడం జరిగింది. ఈ సమావేశంలో జనరల్ సెక్రటరీ-2, కోశాధికారిగా అజ్మీర రాము, మండల మహిళ మోర్చా అధ్యక్షురాలిగా అజ్మీర సుమలత, మండల కార్యదర్శులుగా బానోత్ చిరంజీవి, బానోత్ వెంకన్న, మండల ఉపాధ్యక్షుడు, సోషల్ మీడియా ఇంచార్జ్‌గా ఎడ్ల రాజశేఖర్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులుగా వాంకుడోత్ వీర్యాలను ఎంపిక చేసి జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు నియామక పత్రాలు అందించినట్లు చెప్పారు. ఎన్నికైన అయా కమిటీల నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బిజెపి పార్టీ మండల కీలక బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వహించాలి

- కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎన్నికల విధులను సంబంధిత నోడల్ అధికారులు సమన్వయంతో నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ తెలిపారు. గురువారం కలెక్టర్‌కార్యాలయంలోని సమావేశ మందిరంలో పార్లమెంటు ఎన్నికల నిర్వహణపై సంబంధిత నోడల్ అధికారులతో అవగాహన సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ అధికారులకు శిక్షణకార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటర్లలో చైతన్యం కల్పించేందుకు స్వీప్ కార్యక్రమాలు చేపట్టి, పాఠశాలల్లోనూ, కళాశాలల్లోనూ ఫ్లెక్సీలతో ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం జరిగిందని, మాక్ పార్లమెంట్ పోలింగ్ విధానాన్ని నిర్వహించి ఎన్నికలపై యువతకు అవగాహన పరుస్తున్నామన్నారు. మహిళల్లో చైతన్యం కొరకు రంగోలి, క్విజ్, ఫైవ్ కే రన్ వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదన్నారు. చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతున్నదన్నారు. ఒక వారం రోజులలోనే ఐదు ఎఫ్ఐఆర్‌లు బుక్ అయ్యాయని, తరిగొప్పుల వద్ద రెండు లక్షలు నగదును సీజ్ చేయడం జరిగిందన్నారు.10 లక్షల విలువగల లిక్కర్ సీజ్ చేయటం జరిగిందని, కంప్లైంట్ సెల్ ద్వారా 166 ఫిర్యాదులను స్వీకరించి 141 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రజాప్రతినిధుల సమక్షంలోనే ఈవీఎంల క్లోజింగ్, ఓపెనింగ్‌లను చేపట్టాలని అధికారులకు సూచించారు. సి-విజిల్ యాప్ ద్వారా కంప్లైంట్స్ నమోదు చేస్తున్నామన్నారు. సువిధ యాప్ ద్వారా సమావేశాలకు, ర్యాలీలకు అనుమతులు ఇస్తున్నామన్నారు. ఎన్నికలలో పనిచేసే అధికారుల ఫోన్ నెంబర్లతోపాటు వైద్యం, శానిటేషన్, ఎలక్ట్రిసిటీ సంబంధిత సిబ్బంది ఫోన్ నెంబర్లను కూడా స్మాల్ బుక్‌లెట్‌గా ముద్రించి అందజేయాలన్నారు. అధికారులందరూ పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో ముందుకు పోవాలని కలెక్టర్ తెలియజేశారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, జనగామ, ఘన్పూర్‌స్టేషన్ ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న జెడ్పి సిఈఓ అనిల్ కుమార్, జిల్లా, నియోజకవర్గ నోడల్ అధికారులు తహసిల్దార్లు ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి జలాలను పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-కొడకండ్ల

శ్రీరామ్‌సాగర్ ద్వారా కొడకండ్ల బయన్న వాగు రిజర్వాయర్‌లోకి సాగునీరు వస్తు బయన్నవాగు నుండి డిబిఎం 67,69,70,71 ఎస్సారెస్పీ రెండవ దశ కెనాల్ ద్వారా బయటికి వెళ్తున్న సాగునీటి ప్రవాహాన్ని హత్యతండా బ్రిడ్జి వద్ద పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు రెండవ దశ కాలువ ద్వారా 17 వందల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుందని,లక్ష అరవైతొమ్మిది వేల ఎకరాలకు సాగునీరు అందడం జరుగుతుందన్నారు. అందుబాటులో ఉన్న రైతులు గోదావరి జలాలను వినియోగించుకున్న తీరును ఆమె అడిగి తెలుసుకొని రైతుల ఆనందాన్ని చూసి ఆమె సంతృప్తి చెందారు. అనంతరం మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల నాయకులు అక్కడక్కడ పర్యటిస్తూ రాద్ధాంతం చేయడం సరైన పద్ధతి కాదని అలా చేస్తే ప్రజలు క్షమించరని మీరు పాలించిన పరిపాలనను ప్రజలు జీర్ణించుకోలేకనే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారనే విషయాన్ని ప్రతిపక్ష పార్టీలు మరువద్దని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని, వివిధ పార్టీలకు చెందిన నాయకులు అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్‌లో తండోపతండాలుగా చేరుతున్నారన్నారు. ఈ



కార్యక్రమంలో కొడకండ్ల, దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్, నల్ల శ్రీరాములు, యూత్ నాయక్ రాజేష్ నాయక్, పట్టణ అధ్యక్షుడు రవీందర్, నాయకులు బిక్షపతి, మనోహర్, సునీల్ రెడ్డి, వంశీ పాల్గొన్నారు.

నిరసన తెలిపిన రైతు ఆవేదనపై...

ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తాం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన తప్పెట్ల పోచయ్య 161, 162 సర్వే నెంబర్లలో తనకు ఉన్న రెండు ఎకరాల 37గుంటల భూమిలో గత 60 సంవత్సరాల నుండి సాగు సాగు చేస్తున్నాని అట్టి భూమికి తన దగ్గర ఎటువంటి ఆధారం లేకపోవడంతో 2007లో స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఫిర్యాదు చేశానని అప్పటి నుండి ఇప్పటి వరకు అధికారులు మోకా ఎంక్వైరీ చేయకుండా జాప్యం చేస్తూ తనకు చెందకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 2018-20 మధ్యకాలంలో కొందరు అధికార బలంతో అట్టి భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులుగా కొనసాగుతున్న కొందరు వ్యక్తులు దొంగ సాదా బైనామాలతో రికార్డుల్లోకి ఎక్కించుకొని చుట్టూ ఫినిషింగ్లు వేశారని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను గుర్తుచేస్తూ తనకు చెందాల్సిన భూమిని వేరొకరికి ఎలా అంటగడతారని అధికారులను నిలదీయడానికి నేను సాగు చేస్తున్న భూమి నుండి స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నానని ఆవేదన వెలిబుచ్చాడు.

మోకా ఎంక్వయిరీలో సంబంధిత వ్యక్తికి ఆధారాలు లేవు : డి.కాసిం నాయిబ్ తహసీల్దార్

సంబంధిత వ్యక్తి చెప్పినట్లుగా మోకా ఎంక్వయిరీ చేసినప్పుడు అతనికి అలాంటి సర్వే భూముల్లో 2010-11లో అతను చేసిన పనుల నిమిత్తము పన్నుల రూపంలో చెల్లించిన ఆధారం తప్ప ఎలాంటి సాదా బైనామా పేపర్ అతని వద్ద లేదని, మేము పరిశీలించిన పిమ్మట ఉన్నత అధికారులకు నివేదికను సమర్పించామన్నారు.



2018-20 మధ్యలో కొనుగోలు చేస్తున్నట్లుగా రికార్డులు చూపిస్తుంది : ఏఆర్ఐ మున్వర్

2010-11ల మధ్యలో సంజీవప్రభాకర్ రావు పేర్ల మీద పట్టాదారు అనుభవదారుల కాలంలో చూపిస్తున్నప్పటికీ అనంతరం ఎవరి పేర్లు చూపించగా... 2018-20 మధ్యలో అట్టి భూమిని కొనుగోలు చేస్తున్నట్లుగా పలువురు పేర్లు చూపిస్తున్నాయని వారి పేర్ల మీదనే పట్టాలు చూపిస్తుండడంతో వారు ఫినిషింగ్ చేస్తున్నట్లుగా గుర్తించామన్నారు. నిరసన తెలిపిన వ్యక్తిఏమైనా ఆధారాలు ఉంటే చూపించమని కోరినట్లు తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం : కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కార్యకర్తలందరూ అహర్నిశలు కృషి చేసి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు పాటుపడాలని మాజీ శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కోరారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాల మీద, ప్రజాస్వామ్య హక్కుల కోసం అనేక సందర్భాల్లో పోరాటం తెలిపిన ఉద్యమకారుడు, కాంగ్రెస్ కోసం నిరంతరం శ్రమించిన నాయకుడు చామల కిరణ్ కుమార్ రెడ్డికి పార్టీ అధిష్టానం భువనగిరి పార్లమెంటు టికెట్ కేటాయించిందని చెప్పారు. ఆయన విజయం కోసం, పార్టీ ప్రతిష్ట కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కంకణబద్ధులై విజయానికి అహర్నిశలు కృషి చేయాలని కోరారు. 10 సంవత్సరాల అహంకారపూరితమైన ప్రభుత్వాన్ని కూలదోచినప్పటికి, ఇంకా వారికి సిగ్గు లేకుండా ప్రగల్భాలు పలుకుతూనే ఉన్నారని, మోసపూరిత మాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. ప్రజలందరూ వారి మోసాన్ని గ్రహించి గత అసెంబ్లీ ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పారన్నారు. తెలంగాణలో 14 పార్లమెంటు స్థానాలను కాంగ్రెస్ గెలుస్తుందని, సామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అధిష్టానానికి హామీ ఇచ్చారు. జనగామ మండలం నుండి వివిధ స్థాయిలో నాయకులు ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, దాదాపు 200 మందికి పైగా కాంగ్రెస్‌లో చేరగా, వారికి పార్టీ పనులు కండువాలు కప్పి



ఆహ్వానించారు. పెద్దరాంచర్ల మాజీ సర్పంచ్ వల్లాల మల్లేశం, ఎల్లంల గ్రామం నుండి వీరేందర్ రెడ్డి, జనగామ కౌన్సిలర్ అరవిందు, జనగామ మండల ఎంపీటీసీల పూర్వం అధ్యక్షులు బండ లక్ష్మీ వెంకటేష్, కొంచెం వెంకటేష్, బిర్రు మధు, సత్యనారాయణ, రమేష్ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు.

ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు జడ్ఆర్ఎఫ్ శ్రీనివాస్ రెడ్డి, చార బుచ్చిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బంక శివరాజ్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, మండల ఇంచార్జ్ లింగాల నర్సిరెడ్డి, సేవాదళ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నెమ్మది మహేందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, మేడ శ్రీనివాస్, జక్కుల వేణుమాధవ్, బుట్ల నర్సింగారావు, కృష్ణ స్వామి, చిరు హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సీతక్కను కలిసిన కృష్ణమూర్తి గౌడ్

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కాంగ్రెస్ పార్టీ తన అధ్యక్ష పదవి నుండి అకారణంగా తొలగించినందుకు మంత్రి ధనసరి అనసూయ(సీతక్క)ని వారి క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పాలకుర్తి నియోజక వర్గ పరిస్థితులను వివరించి వినతి పత్రాన్ని పెద్ది కృష్ణమూర్తి గౌడ్ అందించారు. వారి వెంట మండల యువజన నాయకులు దామెర అనిల్ కుమార్ ఉన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని కడగుట తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త భూక్య యాకూబ్ కుమార్తె వివాహ వేడుకల్లో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సురేష్ నాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-లింగాలఘనపురం

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు వివాహ శభకార్యలకు స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై నూతన దంపతులను గురువారం ఆశీర్వదించారు. మండల కేంద్రంలో దీప్తి ఫంక్షన్ హాల్‌లో జరిగిన మండలం కళ్లెం గ్రామ వాస్తవ్యులు చిన్నం రవి కూతురు వివాహానికి, భ్రమరాంబ ఫంక్షన్ హాల్ నెల్లుట్లలో జరిగిన మండలం నవాబుపేట గ్రామ వాసి తీగల శ్రీనివాస్ కుమారుని వివాహానికి నూతన దంపతులను ఆశీర్వదించారు.



మనిషి జీవితం జీవించడానికే...

- ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్

నవతెలంగాణ-మరిపెడ

మనిషి జీవితం జీవించడానికే నని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ పేర్కొన్నారు. మరిపెడ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఆత్మహత్యలపై జరిగిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకు పోయినప్పుడు, ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని,ఆప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారని తెలిపారు.మరిపెడపోలీస్‌స్టేషన్ సబ్‌ఇన్స్పెక్టర్ తాహేర్ బాబా మాట్లాడుతూ ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ గత పది సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మందిని కాపాడటం అభినందనీయమని తెలిపారు. అనంతరం పాల్గొన్న వారిచే ఎన్ని కష్టాలు వచ్చినా ఎదిరిస్తామని, ఆత్మహత్యలు చేసుకోబోమని ప్రమాణం చేయించారు.ఈకార్యక్రమంలో సెకండ్ ఎస్ఐ గంద్ర సంతోష్, ఆరోగ్య మిత్ర సంస్థ సూరత్, ప్రతినిధి చలమల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-మరిపెడ

సీనియర్‌జర్నలిస్టు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఉమ్మడి వరంగల్ జిల్లా కోశాధికారిగా సుధీర్ఘ కాలంసేవలు అందించిన ఎం. సుధాకర్‌రావు కుటుంబానికి మహబూబాబాద్ జిల్లా టీయూడబ్ల్యూజే(ఐజేయు) శాఖ సూచన మేరకు మరిపెడ మండలశాఖ తరుపున రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈఆర్థికసహాయాన్ని ఐజేయు సీనియర్ నాయకులు దాసరి క్రిష్ణారెడ్డి, టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్‌లు సుధాకర్ రావు కుటుంబ సభ్యులకు హనుమకొండలోని వారి స్వగృహంలో అందజేశారు. ఆపదలో ఉన్న జర్నలిస్టులకు మేమున్నాం అని భరోసానిస్తున్న మహబూబాబాద్ టియుడబ్ల్యు జే(ఐజేయు) యూనిట్‌ను, మరిపెడ మండల శాఖను దాసరి కృష్ణారెడ్డి, గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్‌లు ప్రశంసించారు.



యువత వ్యాపార రంగంలో రాణించాలి

- జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్

నవతెలంగాణ-మరిపెడ

నేటి యువత స్వయం ఉపాధి మార్గాలపై దృష్టిపెట్టి వ్యాపార రంగంలో రాణించాలని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ అన్నారు. మరిపెడ పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కాంప్లెక్స్‌లో మండలంలోని వీరారం గ్రామానికి చెందిన మామిడాల మునేష్ అనే యువకుడు 'సాగర్ మెన్స్ బ్యూటీ పార్లర్ అండ్ హెయిర్ స్టైల్ షాపును మరిపెడ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబుతో కలిసి నవీన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉపాధి మార్గాలపై దృష్టి సారించాలన్నారు. నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కోసంఎదురు చూడకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని కుటుంబానికి ఆసరాగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేలోత్ హరినాయక్, బీఆర్ఎస్ నాయక్‌లు అజ్మీరా హరి నాయక్, జర్పుల కాలు నాయక్, బొల్లం నర్సయ్య, దిగజర్ల శ్రీను, ముఖేష్, గంధసిరి కృష్ణ, గుండగాని సుందర్, మామిడాల వెంకన్న, సూరయ్య, చంద్రన్న, లింగయ్య, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడ్ హక్ కమిటీ నియామకం

నవతెలంగాణ-మరిపెడ

అందరిని సమన్వయ పరిచేందుకు, మరిపెడ ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు సీనియర్ జర్నలిస్టులు శ్రీరంగం శ్రీనివాస్, గాడిపల్లి శ్రీశైలం, గంధసిరి ఉప్పలయ్య ఆధ్వర్యంలో గురువారం మరిపెడ మండల కేంద్రంలో అడ్ హక్ కమిటీ నియామకం జరిగింది. ఈకమిటీ సభ్యులుగా ఎండీ. రియాజ్ పాషా, వీరాంజీ, జిన్న లచ్చయ్య, వేణు, మచ్చ రాజేష్‌లను నియమించటం జరిగింది. మరిపెడ మండలంలోని జర్నలిస్టులను సంఘటితం చేసి నూతన కమిటీని ఏర్పాటు చేయటమే కమిటీ లక్ష్యంగా ఏప్రిల్ 3 మరిపెడలోని ఎస్సీ కమ్యూనిటీ భవనంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు, కమిటీ ఎన్నిక నిర్వహించనున్నట్లు సీనియర్ జర్నలిస్టులు సమావేశంలో వెల్లడించారు. కమిటీలో చేరిక కావాలి అనుకునే జర్నలిస్టులు అడ్‌హక్ కమిటీలోని మెంబర్లకు తమ అభిప్రాయాన్ని తెలియజేసి సభ్యత్వం స్వీకరించాలని, ఏప్రిల్ 3న సమావేశానికి హాజరుకావాలని సూచించటం జరిగింది. అదే రోజున మరిపెడ మండలానికి సంబంధించి ప్రెస్ క్లబ్ ప్రింట్, అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించి కమిటీ నియామకం జరుగుతుందని అనంతరం మరిపెడ మండల ప్రెస్ క్లబ్ ఏర్పాటు అథెంటిక్‌గా జరుగుతుందని సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్, ఉప్పలయ్య, గాడిపల్లి శ్రీశైలం స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా వీరాంజీ, మహేందర్, సంజీవ, ఉపేందర్ సిలివేరు, టీయూడబ్లూజే(ఐజేయూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంధసిరి రవి, జిల్లా సహాయ కార్యదర్శి జిన్న లచ్చయ్య(నవతెలంగాణ), జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ అక్తర్, టీయూడబ్లూజే(ఐజేయూ) మండల అధ్యక్షుడు షేక్ సత్తార్ పాషా, సీనియర్ జర్నలిస్టులు నాగేందర్, వేణు, రాజేష్, గోవర్ధన్, రేఖ వెంకటేశ్వర్లు, రియాజ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని కోమటిపల్లి, ఇనుగుర్తి గ్రామాలలో జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ తహసీల్దార్ కార్యాలయంలోని అభివృద్ధి పనులను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కోమటిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల సరళిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండలం ఇంచార్జ్ తహసిల్దార్ దామోదర్, కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో మొదటి బహుమతి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో నిర్వహించిన పోటీల్లో చర్లపాలెం హైస్కూల్ విద్యార్థిని వర్షశ్రీ మొదటి బహుమతి పొందినట్లు గైడ్ టీచర్ ఎంఎస్ భాను తెలిపారు. ఫిబ్రవరి 26 నుండి మార్చి 1 వరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో భాగంగా పొదుపు చక్రవడ్డీల శక్తి అనే అంశంపై గైడ్ టీచర్ ఎంఎస్ భాను ప్రోత్సాహంతో 9వ తరగతి విద్యార్థిని కుమారి వర్షశ్రీ నినాదాలు రాసి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. గురువారం పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీ మూర్తి, సుంకర రమేష్ రెండు వేల రూపాయల నగదు బహుమతిని విద్యార్థినికి అందజేశారు. అలాగే పొదుపు వడ్డీ బ్యాంకు రక్షణ అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహంకాళి బుచ్చయ్య, ఉపాధ్యాయ బృందం తనూజ, బి.శ్రీనివాస్, మల్లేశం, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు. వర్షశ్రీని పలువురు అభినందించారు.



తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

- కేసముద్రంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

వేసవికాలంలో గ్రామాల్లో ఎక్కడ కూడా తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. గురువారం కేసముద్రం కలెక్టర్ సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో తాగునీటి వనరులను పరిశీలించారు. అలాగే కేసముద్రం, ఇనుగుర్తి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. ఎస్ఎస్‌సీ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ముందస్తుగా నీటి వనరులను సంసిద్ధం చేయాలని, ప్రజలకు తాగునీటి ఇబ్బంది కలగకుండా నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ఆదేశించారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణ పట్ల అధికారులు పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి హరి ప్రసాద్, డీఈవో రామారావు, తహసిల్దార్ టీ.దామోదర్, ఎంపీడీవో బి.రవికుమార్ ఉన్నారు.



రైస్‌మిల్ ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల కేంద్రంలోని కేసముద్రం విలేజ్ గ్రామంలో నూతన శ్రీ శివరామ రైస్ ఇండస్ట్రీస్ రైస్ మిల్లును మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, జిల్లా నాయకులు గంట సంజీవరెడ్డి, బండారు దయాకర్, నాగరాజు, తరాల వీరేష్, కూరెల్లి సతీష్, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్ ఆర్య వైశ్య సంఘం నాయకులు లక్ష్మీ నారాయణ, గిరిధర్ గుప్త, గాంతి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదించిన బలరాం నాయక్

నవతెలంగాణ-బయ్యారం

కాంగ్రెస్ మాజీ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్ పెద్ద కుమారుడు విక్రమ్ వివాహ వేడుకల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి, మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



వివాహ వేడుకల్లో పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్

నవతెలంగాణ-బయ్యారం

మండల మాజీ ఎంపిపి గుగులోత్ కిషన్ నాయక్ - శాంతిల కుమారుడు విక్రమ్ వివాహ వేడుకల్లో మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ పాల్గొని నూతన వధూవరులు విక్రమ్ - కళ్యాణిలకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు అంగోత్ శ్రీకాంత్ నాయక్, ఎంపిటిసి లక్ష్మి, సొసైటీ డైరెక్టర్ చాగర్లముడి భాస్కర్ రావు, బానోత్ మంత్రియ తదితరులు పాల్గొన్నారు.



రెస్టారెంట్ ప్రారంభోత్సవం

నవతెలంగాణ-మరిపెడ

రుచికరమైన భోజనం అందుబాటులో ఉండే విధంగా హోటల్, రెస్టారెంట్లు ఉండాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి సూచించారు. గురువారం మరిపెడ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో లక్ష్మి గ్రాండ్ ఫ్యామిలీ ఏసి రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారంలో అనేక ఒడిదుడుకులు వచ్చిన నేటి పోటీ ప్రపంచంలో తట్టుకొని నిలబడాలని అప్పుడే వ్యాపార రంగంలో రాణించగలుగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ పార్ట్నర్స్ పి. దినేష్ రెడ్డి,ఉల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర రవినాయక్, జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గూగులోత్ రవి నాయక్, ఐలుమల్లు, బోరా గంగయ్య, పట్టణానికి చెందిన పలువురు వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కి లింగాల వెంకట్ నారాయణ గౌడ్ రాజీనామా



తొర్రూర్ రూరల్ : బీఆర్ఎస్ పార్టీకి గుర్తూరు గ్రామానికి చెందిన లింగాల వెంకటనారాయణ గౌడ్ రాజీనామా చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ రాశారు. ఈయన గతంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షునిగా, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్‌గా పనిచేశారు. నా రాజీనామాను ఆమోదించాలని ఆయన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరారు.

పట్టణ ప్రగతి కూలీ డబ్బులు ఇప్పించండి

- రెండు సంవత్సరాలు గడిచిన డబ్బులు ఇవ్వని వైనం
- మాకు సంబంధం లేదంటున్న మున్సిపల్ అధికారులు
- నాకు ఒక్కపైసా ఇవ్వలేదు కాంట్రాక్టర్ రవి
- లబో... దిబో... అంటున్న కూలీలు



నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీలో 2022 నాలుగవ విడత పట్టణ ప్రగతిలో పనిచేసిన కూలీలకు నేటికీ కూలీ డబ్బులు అందకపోవడంతో గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. అధికారుల, ప్రజా ప్రతినిధుల, కాంట్రాక్టర్ తీరును ఎండగట్టారు. కూలీలు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. రెండు సంవత్సరాల క్రితం నాలుగవ విడత పట్టణ ప్రగతిలో 18 లక్షలకు ఆన్లైన్ టెండర్‌ను గుంజు రవి తీసుకున్నారు. కూలీలతో రోడ్లను ఊడిపించడం, చెత్తను తొలగించడం, కాలువలు తీయించడం చేయించారు. వార్డుకు 8 మంది చొప్పున 16 వార్డుల్లో పట్టణ ప్రగతి పనులు కోసమని 128 మంది కూలీలను ఎంపిక చేసి వీరికి ఒక్కొక్కరికి రోజుకు 400 రూపాయలు ఇస్తామని చెప్పి వీరితో 16 రోజులు పని చేయించుకున్నారు. ఆ కూలీలకు డబ్బులు ఇవ్వకుండా 2 సంవత్సరాలుగా ఇబ్బందులు పెడుతూ.... రేపు ఇస్తా... మాపిస్తామంటూ దాటేస్తున్నారే... తప్ప డబ్బులు ఇవ్వడం లేదని కూలీలు వాపోయారు. మాకు డబ్బులు ఇవ్వకుండా గత రెండు సంవత్సరాలుగా కార్యాలయం చుట్టూ చెప్పుకుంటున్నారని, కాంట్రాక్టర్‌ను అడిగితే చైర్మన్ పేరు, చైర్మన్‌ను అడుగుతే ఏఈ పేరు, ఏఈని అడిగితే ఎకౌంట్స్ సెక్షన్లో అడగాలి అని ఇలా రెండు సంవత్సరాలుగా తిప్పుకుంటున్నారని వాపోయారు. పని డబ్బులు మాకు ఇవ్వమని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్యను కూలీలు అడగగా మీ కాంట్రాక్టర్‌కి ఇచ్చినామని చెబుతున్నాడని, మేము చేసిన పని డబ్బులు రావాలని కాంట్రాక్టర్ రవిని అడగగా మున్సిపల్ చైర్మన్, ఏఈ బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని 14 లక్షల బిల్లు ఇవ్వకుండా అడ్డుపడుతున్నారని కాంట్రాక్టర్ రవి ఆరోపిస్తున్నారు. మున్సిపల్ ఏఈ రంజిత్ రంజిత్‌ను వివరణ కోరగా పొంతన లేని సమాధానాలు చెబుతూ... కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. రోజువారీగా పని చేస్తేనే పూట గడిపే రోజుల్లో 16 రోజులు 128 మంది కూలీలతోపని చేయించుకొని నాన్న ఇబ్బందులు పెడుతూ... వారి కూలీ పనులు వదిలి పెట్టుకొని మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారిపోయామని కూలీలు తెలిపారు. కూలీ డబ్బులు రాకపోగా తిరిగే ఆటో చార్జీలకు కూడా డబ్బులు ఎల్లని పరిస్థితుల్లో ఉన్నాముఅని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్‌ను వివరణ కోరగా నాకు ఎలాంటి సంబంధం లేదు. నేను నూతనంగా వచ్చానని గత విషయాలు ఏవి కూడా నాకు తెలియవు అని తెలిపారు. ఇలా అందరూ తప్పించుకోవడంతో ఏం చేయాలో తెలియని దిక్కు తోచని స్థితిలో ఉన్నామని జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని సదరు కూలీలు కోరుతున్నారు.

మద్యం పట్టివేతపై విచారణ ఏమైంది..?

- విచారణ జరిపిన టాస్కోర్స్ డీఎస్పీ తిరుపతి యాదవ్
- ఎస్సై రవళి రెడ్డిపై వేటుపడేనా..?



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు సర్కిల్ పరిధిలో పలుచోట్ల దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్న మద్యం ఒక వైన్ షాప్‌కు తరలించడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. స్థానిక ఎక్సైజ్ ఎస్సై రవళి రెడ్డి సీజ్ చేసిన మద్యాన్ని పట్టణంలోని ఓ వైన్స్ షాప్‌కు తరలించడం తెలిసింది. తొర్రూరు ఎక్సైజ్ కార్యాలయంలో మద్యం మాయం అన్న 'నవతెలంగాణ' శీర్షికకు అధికారులు స్పందించి బుధవారం రాత్రి వరకు ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ డీఎస్పీ తిరుపతి యాదవ్ విచారణ చేపట్టారు. అయితే విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. కానీ ఎలాంటి వివరాలు వెల్లడించకుండానే అధికారులు వెళ్లిపోవడంతో ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఎక్సైజ్ శాఖలో ఇలాంటివి మామూలేనని, ఇలాంటి సంఘటనలు గతంలో కూడా జరిగాయని అయితే ఈసారి దొరికిపోయారని కొంతమంది సిబ్బంది బహిరంగంగానే మాట్లాడుతుండడం గమనార్హం. స్థానిక ఎక్సైజ్ స్టేషన్లో కొంతమంది సిబ్బంది టీంగా ఏర్పడి వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గుడుంబా, గంజాయి, నాటుసారా, నల్ల బెల్లం, పటిక పట్టుకోవడం డబ్బులు తీసుకొని వదిలేయడం ఈ టీం పని. ఏది ఏమైనాప్పటికీ స్వాధీనం చేసుకున్న మద్యం ఎంత..? ఆటోలో తరలించిన మద్యం ఎంత..? విచారణలో పట్టుబడిన మద్యం ఎంత..? ఎస్సై రవళి రెడ్డి అక్రమాలకు పాల్పడినట్లు, అక్రమంగా మద్యం ఒక వైన్ షాప్‌కు తరలించినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చిన అధికారులు సదరు అధికారిపై వేటు పడుతుందా..? లేక తూతూ మంత్రంగా విచారణ ముగించుతారా..? అనే విషయాలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. మరి విచారణ అధికారి, ఉన్నతాధికారులు ఏం చేస్తారో వేచి చూడాలి. అక్రమాలకు పాల్పడిన అధికారిని, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలి : కలెక్టర్



నవతెలంగాణ-మహబూబాబాద్

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి సరఫరా చేయుటకు సమ్మర్ ఆక్షన్ ప్లాన్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, తాగునీటి సరఫరా వనరులపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా గ్రామాలు, పట్టణాల్లో త్రాగునీటి వనరులను ఉపయోగించుకొని ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ జిల్లా పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, అసిస్టెంట్ ఇంజనీర్స్, మండల ప్రత్యేక అధికారులు కలిసి సమన్వయంతో ప్రణాళిక రూపొందించాలని, తాగునీటి సమస్య అధికంగా ఉన్నచోట ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు, మున్సిపల్ పరిధిలోని వార్డులలో త్రాగునీటి సమస్య అధిగమించడానికి ఇతర తాగునీటి వనరులను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, డిపిఓ హరిప్రసాద్, జెడ్పి సీఈవో రమాదేవి, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ కృష్ణారెడ్డి, సురేందర్, జిల్లా అధికారులు డీఈ, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని వివిధ శాఖల్లో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినట్లు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. మండలంలో గురువారం తాగునీటి వనరులు, పదవ తరగతి పరీక్షలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు, తాహసిల్దార్ కార్యాలయాల పనితీరు తదితర అంశాలపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా గ్రామాలు, పట్టణాల్లో త్రాగునీటి వనరులను ఉపయోగించుకొని ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ సేవలు అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని అన్నారు. కేజీబీవీని సందర్శించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించేందుకు సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధ్యాపకులను ఆదేశించారు. తాహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రజలకు సత్వర సేవలు అందించాలని, రికార్డులు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. రానున్న వేసవికాలం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజలకు తాగునీరు అందించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుందని ఆయన అన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, డిపిఓ హరిప్రసాద్, తహసిల్దార్ రాజు, ఎంపీడీవో బాలరాజు సంబంధిత అధికారులు ఉన్నారు,



మిషన్ భగీరథ నీటితో సీసీ రోడ్డు క్యూరింగ్

- ఎడ్జెర్ల, గుర్రప్పతండ జీపీల ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

నవతెలంగాణ-మరిపెడ

వేల కోట్లు పెట్టి ప్రభుత్వం ప్రజలకు మిషన్ భగీరథ తాగునీటి సరఫరా చేస్తుంటే, మరికొందరు వారి స్వార్థ ప్రయోజనాల కోసం వేసవిలో ప్రజల దహర్తి తీర్చే నీటిని సీసీ రోడ్డు క్యూరింగ్‌కు ఉపయోగిస్తున్నారు. ఈ సంఘటపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వైనం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం... ఎడ్జెర్ల గ్రామంలో ఎస్సీ కాలనీలో ఇటీవల ఉపాధి హామీ నిధులు రూ. 5 లక్షల సీసీ రోడ్డు మంజూరైంది. సీసీ రోడ్డును దక్కించుకున్న కొందరు గుత్తేదారులు ఇట్టి రోడ్డు నిర్మాణాన్ని బుధవారం పూర్తి చేశారు. సీసీ రోడ్డు క్యూరింగ్ కోసం కాలనీకి సరఫరా అవుతున్న మిషన్ భగీరథ పైపు లైన్ గేట్ వాల్ ద్వారా నీటిని తోడుతున్నారు. తోడిన నీటిని ఎడ్జెర్ల, గుర్రప్పతండ గ్రామ పంచాయతీలకు చెందిన రెండు ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా మిషన్ భగీరథ నీటిని సీసీ రోడ్డుకు ఉపయోగిస్తున్నారు. ఓ పక్క వేసవి మొదలై తాగు నీరు లేక ఇబ్బందులు పడుతుంటే మరో పక్క ప్రభుత్వం సరఫరా చేస్తున్న మిషన్ భగీరథ నీటిని సీసీ రోడ్డుకు ఉపయోగించడంపై ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతోనే ఇంతటి దారుణం జరుగుతుందని, విచారణ చేపట్టి సదరు బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

నాటు సారా స్వాధీనం... కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

నాటు సారా స్వాధీనం చేసుకొని వ్యక్తి పై కేసు నమోదు చేసిన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన ధారావత్ శివాజీ అనే వ్యక్తి 6 లీటర్ల నాటు సారా ఇంటి వద్ద అమ్మకానికి ఉంచగా పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



జకోటియ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ పోచమ్మమైదాన్‌లో ఉన్న జకోటియ కాంప్లెక్స్‌లో షార్ట్ సర్క్యూట్‌తో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. జకోటియా కాంప్లెక్స్ సెకండ్ ఫ్లోర్‌లో ఎగసి పడుతున్న మంటలు ఒక్కసారిగా ఉవ్వెత్తున రావడంతో పట్టణ ప్రజలు ఒక్కసారిగా భయపడ్డారు. మంటలను ఆర్పేందుకు వరంగల్ నగరంలోని మట్టెవాడ అగ్నిమాపక కేంద్రం సిబ్బంది అగ్ని ప్రమాదం జరిగిన సమాచారం అందుకొని హుటా హుటిన రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను ఆర్పే ప్రయత్నం తీవ్రంగా చేస్తున్నారు. ఎక్కువగా షాపింగ్ మాల్‌తో ఉండడంతో వ్యాపారులు అధికంగా నష్టం పోయే ప్రమాదం ఉంది.

న్యాయవాదుల సంఘం డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-తొర్రూరు

టిఏఏ న్యాయవాదుల సంఘము డైరీని ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మనబోయిన మహేందర్ తొర్రూర్ బార్ అసోసియేషన్‌లో గురువారం ఆవిష్కరించారు. అనంతరం మహేందర్ మాట్లాడుతూ మున్ముందు న్యాయవాదులకు, అవసరం అయ్యే కార్యక్రమాలు చేపడుతామన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గోపాల్, జి.రామకృష్ణ, ఎం.అశోక్, ఎల్లేష్, టి.సైదులు, యాకేందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు సెక్టార్‌లో ఘనంగా పోషణ పక్షం



నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం వద్ద నెల్లికుదురు సెక్టర్ పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలు అంతా కలిసి ఘనంగా పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తొర్రూర్ ప్రాజెక్టు సిడిపిఓ హైమావతి, ఆ సెక్టార్ సూపర్వైజర్ టి.నాగమణి తెలిపారు. సెక్టర్ పరిధిలో పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు స్త్రీమంతాలు, అన్నప్రాసన అక్షరాభ్యాసం కార్యక్రమాలను నెల్లికుదురు సెక్టార్ సూపర్వైజర్ టి.నాగమణి ఆధ్వర్యంలో ఫుడ్ ఎగ్జిబిషన్, ప్రీ స్కూల్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు, లింగ వివక్షత, భ్రూణ హత్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ ఇందిరా, ఆయా సెక్టార్ల సూపర్వైజర్లు నాగమణి, మల్లీశ్వరి, ఉషారాణి, విజయ అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ వాహనం తనిఖీ



నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డు వద్ద మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భుక్య మురళి నాయక్, ఎమ్మెల్సీ రగోతం రెడ్డి వాహనాన్ని తనిఖీ నిర్వహించినట్లు చెక్ పోస్ట్ అధికారులు ఎస్ఎస్‌టి టీం లీడర్ చంద్రమోహన్ స్వామి, ఏఎస్ఐ కందునూరి వెంకన్న తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి వాహనాన్ని తనిఖీ నిర్వహించాలని పై అధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అశోక్, కిరణ్, గౌస్, కారోబార్ చందులాల్ తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ సీనియర్ నాయకులు మృతి

నవతెలంగాణ-గార్ల

సీపీఐ మద్దివంచ గ్రామ శాఖ మాజీ కార్యదర్శి పాతురి రామయ్య గురువారం గుండెపోటుతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. రామయ్య పార్థివ దేహంపై సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్‌లు ఎర్ర జెండాను కప్పి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ పాతూరి రామయ్య మరణం పార్టీకి తీరని లోటని, రామయ్య పార్టీకి చేసిన సేవలు మరువలేని వని అన్నారు. గతంలో ఎస్ఎంసి ఛైర్మెన్‌గా పని చేసి పాఠశాల అభివృద్ధికి, గ్రామాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను స్మరించుకున్నారు. రామయ్య కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నివాళులు అర్పించిన వారిలో నాయకులు జంబుల జితేందర్ రెడ్డి, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, రాగం రమేష్, బిక్షమయ్య, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

మేడారంలో హుండీల లెక్కింపు

- మొత్తం ఆదాయం 43,12,977

నవతెలంగాణ - తాడ్వాయి

మేడారం సమ్మక్క సారలమ్మ హుండీలను దేవదాయ శాఖ అధికారులు భారీ బందోబస్తు నడుమ గురువారం లెక్కించారు. సమ్మక్క ఆదాయం రూ. 22,36,564, సారలమ్మ ఆదాయం రూ. 18,67,016, గోవిందరాజు ఆదాయం రూ. 1,17,761, పగిడిద్దరాజు రూ. 91, 636. సమ్మక్క సారలమ్మ మొత్తం వనదేవతల ఆదాయం 43,12,977 లక్షలు ఆదాయం వచ్చినట్లుగా ఎండోమెంట్ ఈవో రాజేంద్రం తెలిపారు. మహాజాతర 21 నుండి 24 వరకు జరగా తదనంతరం వచ్చిన మేడారం ఆదాయం అని తెలిపారు.ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, పూజారులు, ఎండోమెంట్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం | మార్చి 29, 2024 | www.navatelangana.com

పగడ్బందీగా 10వ తరగతి పరీక్షల నిర్వహణ : సీఐ శంకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా పగడ్బందీగా 10వ తరగతి పరీక్షల నిర్వహణ కొన సాగుతుందని పస్రా పోలిస్‌స్టేషన్ సీఐ శంకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, పస్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న10వ తరగతి పరీక్ష కేంద్రాలను సీఐ శంకర్, ఎస్సై కమలాకర్‌తో కలిసి తనిఖీ చేశారు. అధికారుల ద్వారా ఇప్పటివరకు జరిగిన పరీక్షలు నిర్వహణ తీరు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి కాపీయింగ్ తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పరీక్ష కేంద్రం వద్ద పరీక్షలు పూర్తయ్యేంతవరకు 144 సెక్షన్ కొనసాగుతుందని చెప్పారు.

కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా

నవతెలంగాణ-మల్హర్‌రావు



కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా పడినట్టు ఎంపీడీఓ శ్యాం సుందర్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చింతలపల్లి మలహాల్‌రావు అధ్యక్షతన గురు వారం సర్వసభ్య సమావేశం నిర్వహించాల్సి ఉం డగా వాయిదా పడీనట్లు తెలిపారు. ప్రజాప్రతి నిధులు సమావేశానికి గైర్హాజరవడంపై ఎంపీపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలోనే సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండంపేట ఎంపీటీసీ ఏనుగు నాగరాని, ఏఓ సుధాకర్, తాడిచెర్ల సెక్షన్ అధికారి లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

ధరల మోత...!

- పెరుగుతున్న నిత్యావసరాల ధరలతో సామాన్యుడి విలవిల

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎండలు పెరిగినట్లే ధరలు కూడా పెరిగి పోతుండడంతో సామాన్యుల బాధలు అర్థం కావడం లేదు. ప్రజల సంపాదన అంతంత మాత్రమే ఉండడంతో ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటున్నాయి. ఏం కొనేటట్టులేదు ఏం తినేటట్టు లేదు అనే చందంగా మారింది మధ్య తరగతి ప్రజల జీవితాలు. రెక్కలు ముక్కలు చేసుకుని కుటుంబానికిమూడు పూటలా భోజనం పెట్టే పరిస్థితులు కనిపించడం లేదు. పాల నుంచి వంట గ్యాస్ వరకు, పన్నులతో పాటు, వైద్య ఖర్చుల భారీగా పెరిగిపోవడంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బం దులకు గురవుతున్నారు. పెరిగిన ఖర్చులకు అనుకూలంగా ఆదా యాలు లేకపోవడంతో నెలనెలా భారం పెరుగుతూనే ఉంది. నిత్యా వసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతు ండడంతో హడలిపోతున్నారు. ఏడాది క్రితంతో పోలిస్తే వంటింటి సరుకుల ధరలు గణనీయంగాపెరిగాయి. దీంతో నెలవారీ బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం పడుతోంది.

సన్న బియ్యానికి రెక్కలు....

సన్న బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి. ఏడాది వ్యవధి లోనే కొత్త బియ్యం క్వింటాకు రూ.6800, పాత బియ్యం క్వింటాకు రూ. 7000 చొప్పున పెరిగింది. జిల్లాలో 1.50 లక్షల కుటుంబాలు ఉండగా.. 4.50లక్షల మంది జనాభా ఉన్నారు. నెలకు సగ టున సుమారు 70శాతం కుటుంబాలు సన్నరకం బియ్యాన్ని వినియోగిస్తున్నాయి. అంటే నెలకు సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అవసరం. కానీ పెరిగిన ధరలతో బియ్యం కొనాలం టేనే జంకుతున్నారు. ఇప్పుడే కొత్త బియ్యం ధర క్వింటా రూ.6800 పలికితే ఇంకో నెల గడిస్తే మరింత పెరిగే అవకాశాలు లేక పోలేదు. అకాల వర్షాలతో పంట నష్టం, రైతులు దొడ్డు రకం వరిసాగుకే ప్రాధాన్య మిస్తుండటం వంటి అంశాలు బియ్యం ధరల పెరుగుదలకుకారణాలుగా కనిపిస్తున్నాయి.

కొండెక్కిన కోడి ధరలు...

జిల్లా వ్యాప్తంగా గత సంవత్సరం కేజీ చికెన్ ధర రూ.200 నుంచి రూ.250లోపు ఉండగా.. ఈసారి రూ.290 నుంచి రూ. 300కు చేరడం గమనార్హం. కేజీ చికెన్ ధర రూ. 290 ఉంటే స్కిన్లెస్ రూ.300 చొప్పున విక్రయాలు సాగు తున్నాయి. అయితే, నాటు కోడి చికెన్ ధర గతంలో మాదిరిగానే రూ. 500 నుంచి రూ.700 చొప్పున లభిస్తున్నాయి. గతంలో కేజీ రూ.700 ఉంటే ఇప్పుడు రూ. 900కు చేరింది.

కోడిగుడ్డు ధర పైపైకి..

కోడిగుడ్ల ధరలు ఒక్కోసారిగా పెరిగాయి. డజను గుడ్ల ధర రూ.86కి పెరగగా ఒకదాని ధర రూ.7.50 అయింది. మొన్నటి వరకు డజను గుడ్ల ధర రూ.65 నుంచి రూ.70 ఉండగా.. ఒకటి రూ.6కి వచ్చేది.కానీ నెల రోజుల్లోనే ఏకంగా డజను గుడ్ల ధరరూ.80కి పెరిగింది. వినియోగంతో పాటు కోళ్లదాణా ధరలు పెరగడం వల్లే గుడ్ల ధరల పెరుగు దలకు కారణమని ఫౌల్ట్రీ పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

కందిపప్పు ధరతో కుత కుత...

కంది పప్పు ధర మార్కెట్లో గతేడాది కిలో ధర రూ.110 ఉంటే మార్చి రూ.175 కి చేరింది. అదే రూ.200 పలుకు తోంది. జిల్లాలో పప్పుదినుసుల సాగు అంతంత మాత్రంగా ఉండటంతో ఇతర రాష్ట్రాలపై ఆధారప డాల్సి వస్తోంది. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పప్పు దిగుమతి అవుతోంది. అక్కడ పలు కారణాలతో దిగుబడి తగ్గిందని, అందువల్లే డిమాండ్‌కు అనుగుణంగా దిగుమతులు లేవని వ్యాపారులు చెబుతున్నారు. దీంతో సామాన్యులు కందిపప్పుకు ప్రత్యామ్నాయంగా పెసర, శనగ, ఎర్రపప్పును వినియోగిస్తున్నారు. మినప పప్పు ధర రూ.140 నుంచి రూ.200లకు పెరిగింది.

అల్లం వెల్లుల్లి అంతే..

బహిరంగ మార్కెట్‌లో అల్లం వెల్లుల్లి ధరలు గతేడాది జనవరిలో కిలో రూ.60 పలికితే మేలో కిలో రూ.200, రూ.240 జూలైలో రూ.320 పెరుగుతూ వచ్చింది. ఇప్పుడు కొంత తగ్గినట్లు కని పించినా సామా న్యులకు అందనంతగా కిలో ధర రూ.200 పలుకుతోంది. ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాకు అల్లం దిగుమతి అవుతున్నట్లు తెలిసింది. ఈ ఏడాది డిమాండ్ కు సరిపడా దిగుబడి లేకపోవడంతో పాటు రవాణా ఖర్చు లు ఎక్కువ కావడంతో ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు.

మధ్య తరగతి కుటుంబం

నెలవారీ ఖర్చులు

బియ్యం బస్తా 1/4 క్వింటా	-రూ.1700
గ్యాస్	-రూ.1000
కూరగాయలు	-రూ.600
సరుకులు నెలకు	-రూ.5000
చికెన్ (4 సార్లు)	-రూ.1120
పాలు(1లీటర్)	-రూ.1800
రీఛార్జ్ (2ఫోన్స్)	-రూ.500
మెడిసిన్, ఎమర్జెన్సీ	-రూ.2000
పెట్రోల్	-రూ.2000
కరెంట్ బిల్	-రూ.1000
మొత్తం	**-రూ.16,720**
అద్దె ఇల్లు ఐతే మరో	-రూ.6000
మొత్తంగా..	**-రూ.22720**



కొన్నిటి ధరలు ఇలా..(రూ..)

సరుకులు	2023	ప్రస్తుతం
బియ్యం(కొత్తవి)	3300	6800
బియ్యం(పాతవి)	5600	7000
కందిపప్పు	110	200
పెసరపప్పు.	90	128
శనిగపప్పు.	70	89
మినపపప్పు	140	200
చింతపండు	120	160
అల్లం.	60	200
వెల్లుల్లి	70	200
మంచి నూనె(1కేజీ)	95	115

స్కూల్ యూనిఫార్మ్స్ సిద్ధం చేయాలి...

జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీజ



నవతెలంగాణ - ములుగు

2024-25 విద్యా సంవత్సరం జూన్ 1వ తేదీ లోపు పాఠశాలల ఏకరూప దుస్తులు సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీజ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్డీఓ పిడి శ్రీనివాస్‌కుమార్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించి అదనపు కలెక్టర్ మాట్లాడారు. ములుగు జిల్లాలోని 9 మండలాలలో ప్రతి మండలాన్ని ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసి పాఠశాలలను మండల సమాఖ్య, గ్రామైఖ్య సంఘాలు, స్వయం సహాయక సంఘాల్లోని మహిళా సభ్యులకు పాఠశాలల ఏకరూప దుస్తుల కుట్టుకూలీ కేటాయించినట్టు తెలిపారు. ఎంపీడీవో, ఏపీఎం, ఎంఈఓ ఆధ్వర్యంలో విద్యార్థుల ఏకరూప దుస్తుల కొలతలు ఏప్రిల్ 2లోపు పూర్తి చేసి వివరాలు అందజేయాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 1 వరకు ఎకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలని అన్నారు. అనంతరం డీఆర్డీఓ పీడీ శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 3,894 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని, 62,402 ఏకరూప దుస్తులు అవసరం అవుతాయన్నారు. వాటిని సిద్ధం చేసే బాధ్యత మహిళా స్వయం సహాయక సంఘాలకు అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ అదనపు పీడిలు వెంకటనారాయణ(ఈజీఎస్), బాలస్వామి(సెర్ప్), డీపీఎం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్-1 లోపు ప్రారంభించాలి

జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) సీహెచ్ మహేందర్ జి

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలో ఏప్రిల్-1వ తేదీ లోపు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అదనపు కలెక్టర్(రెవెన్యూ) మహేందర్ జి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల ఆధ్వర్యంలో యాసంగి ధాన్యం కొనుగోలు పై శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించారు. రైతులకు, హమాలీ కార్మికులకు కనీస వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా తాగునీరు అందించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరపై రైతుల నుండి నేరుగా కొనుగోలు చేసి డబ్బులను రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేయాలని అన్నారు. గ్రేడ్ ఏ రకం వరి ధాన్యానికి ప్రభుత్వం రూ. 2,203 సాధారణ రకం వరి ధాన్యానికి రూ.2,183 మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. ములుగు జిల్లా సరిహద్దు ఛత్తీస్‌ఘడ్ వద్ద అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని, ఇతర రాష్ట్రాల ధాన్యం ములుగు జిల్లాలోకి తీసుకురాకుండా తనిఖీలు చేపట్టాలన్నారు. అనంతరం సివిల్ సప్లై జిల్లా మేనేజర్ బి రాంపతి మాట్లాడుతూ.. యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ పీడీ శ్రీనివాస్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, డీసీఓ సర్దార్ సింగ్, గిరిజన సహకార సంస్థ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రతాపరెడ్డి, మార్కెటింగ్ ఆఫీసర్ సుచరిత, సివిల్ సప్లై, అగ్రికల్చర్ అధికారులు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లు, పీటీసీ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

పోలిస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ తనిఖీ

నవతెలంగాణ - ములుగు

ములుగు పోలిస్ స్టేషన్‌ను గురువారం జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. పార్లమెంట్ ఎన్నికల తేదీలు ప్రకటించడంతో జిల్లాలలో ఎన్నికల ప్రక్రియ జోరు అందుకుందని, ఈ నేపథ్యంలో ములుగు జిల్లా ఎస్పీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించేలా స్థానిక స్టేషన్‌హౌస్ అధికారులు చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. అధికారులు, సిబ్బందికి ఎన్నికల పట్ల దిశా నిర్దేశం చేశారు. లైసెన్సు ఆయుధాలను ఆధీనంలోకి తీసుకోవాలని, బెల్ట్ షాపులను మూసివేయాలని తెలిపారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ రవీందర్, సీఐ రంజిత్ కుమార్, ఎస్సై వెంకటేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులకు మరమ్మత్తులు చేయాలి


- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

45 వేల ఎకరాల అదనపు ఆయకట్టు స్థిరీకరణకు చేపట్టిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయపు సమావేశపు హాలులో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మందిరం, ఎర్ర చెరువులను గోదావరి జలాలతో నింపి 12 చెరువులకు జలాలను అందించి సాగు నీందించే ప్రక్రియపై రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్, మెగా కంపెనీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మహాదేవపూర్ మండలం, బీరసాగర్ వద్ద గోదావరి నుండి చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు నీటిని తరలించేందుకు కాలువ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ఒకటి నుండి మందిరం, చెరువు, ఎర్ర చెరువుల నుండి కొత్త చెరువు, గారేపల్లి చెరువు, ఎల్లపూర్, పోలారం, కొత్తపల్లి తండా, కొత్తపల్లి చెరువు, రుద్రారం చెరువు, ధన్వాడ చెరువు, ఆదివారం పేట చెరువు, గుమ్మలపల్లి చెరువు, వీరాపూర్ చెరువు మరియు గూడూర్ చెరులకు నీరు అందించడం ద్వారా 45 వేల ఎకరాలు అనదంగా సాగులోకి వస్తుం దని తెలిపారు. మహాదేవపూర్ వద్ద మందిరం చెరువుకు పైపు లైన్ వేసేందుకు అడ్డంకిగా ఉన్న 19 గుంటల స్థల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బీరసాగర్ వద్ద గోదావరి నుండి పంప్ హౌస్‌కు నీళ్లు మళ్లించడానికి చేపట్టనున్న పనులు 2 నెలలో పూర్తి చేయాలని తెలిపారు. పనులు సకాలంలో పూర్తి చేసేందుకు ఆర్థి క ప్రణాళికలు ముఖ్యం అన్నారు. మెగా అధికారులు వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని ఆదేశించారు. గారేపల్లి వద్ద చేపట్టిన విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణ పనులను మే నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మే 20వ తేదీ వరకు నిర్దేశించిన లక్ష్యం మేర పనులు పూర్తి చేయాలన్నారు.మందిరం, ఎర్ర చెరువులు బలోపేతం చేసేందుకు అవసరమైన నిధులు, భూ సేకరణ ప్రక్రియకు ప్రతి పాదనలు అందచేయాలన్నారు. పంట కాలువలు నిర్మాణానికి అవసరమైన. భూ సేకరణ ప్రక్రియ చేపట్టేందుకు ప్రతిపాదనలు అందజేయాలని సూచించారు. గత సంవత్సరం వర్షాలకు దెబ్బతిన్న గూడూరు, వీరాపురం, రుద్రారం చెరువు మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈఈలు యాదగిరి, తిరుపతి, విద్యుత్‌శాఖ ఎస్ మల్హుర్, భూపాలపల్లి ఆర్డీఓ మంగిలాల్, తదితరులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

మున్సిపల్ కమిషనర్ టి రాజేశ్వర్



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మున్సిపాలిటీ ప్రజలు మంచినీటిని పొదుపుగా వాడుకోవాలని భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ టి రాజేశ్వర్ కోరారు. గురువారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణ ప్రజలకు పలు సూచనలు చేశారు. వేసవిని దృష్టిలో ఉం చుకొని పట్టణంలో నీటి కొరత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. నీటిని అవసరం ఉన్నంత వరకు వాడుకొని కులాయి నుండి నీరు బయటకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఒకవేళ కుళాయి ద్వారా నీరు వృథాగా వదిలేస్తే ఆ ఇంటి నల్ల కనెక్షన్ తొలగిస్తామని అన్నారు. నీటి కులాయికి పంపుసెట్టు బిగించరాదని, బిగిస్తే పంపుసెట్టును జప్తు చేయడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని అన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం ఒక మనిషికి రోజుకు 135 లీటర్ల నీటి అవసరం పడుతుందని, నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. పట్టణంలో మిషన్ భగీరథ నీటి సరఫరాకు సంబంధించి ఏదైనా పైపు లీకేజీలున్నా, నీరు వృథాగా వెళ్లినా వెంటనే పురపాలక సంఘ కార్యాలయం హెల్ప్ డెస్క్ నెంబర్ 8978180036కి ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు తెలపాలని మున్సిపల్ కమిషనర్ టీ రాజేశ్వర్ కోరారు.

రాహుల్‌గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబం

- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం
- మంత్రి డాక్టర్ దనసరి సీతక్క



నవతెలంగాణ -ములుగు

రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి డాక్టర్ దనసరి సీతక్క పిలుపునిచ్చారు. గురువారం ములుగు పట్టణ కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ములుగు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. గతంలో అటవీ హ క్కుల చట్టం, ఆహారభద్రత, ఉపాధి హామీ, సమా చార హక్కు, విద్య హక్కు చట్టాలు తీసుకొచ్చిన ఘ నత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. పేదలకు ఏడు విడుతలుగా భూపంపిణీ చేశామని, ఇప్పుడు ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక నల్లా చట్టాలను తీసుకొచ్చి కార్పొరేట్ కంపెనీలకు రెడ్ కార్పెట్ వేసి వారి అప్పులు మాఫీ చేసిందని విమర్శించారు. ప్రతి ఒక్క కుటుంబంలో రూ.15లక్షలు వేస్తానని మోసం చేసిన చరిత్ర ప్రధాని మోడీ ప్రభుత్వానిది అని అన్నారు. ఉద్యోగాలు కల్పించకుండా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి పేదల నడ్డి విరిచిన బీజేపీకి రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పదేండ్లు రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ ప్రజలు ఇచ్చిన తీర్పుతో బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వం పై అసత్యాలు మాట్లాడటం సిగ్గు చేటని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కష్ట పడి పని చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, ములుగు మండల క్లస్టర్ ఇంఛార్జిలు గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండాలి

- మల్టీ జోన్-1 ఐజీ ఏవీ రంగనాథ్



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని, బాధితులకు న్యాయం జరిగినప్పుడే ప్రజల మన్ననలు పొందుతారని పోలిస్ అధికారులకు మల్టీ జోన్-1 ఐజీ ఏవీ రంగనాథ్ సూచించారు. గురువారం భూపాలపల్లి జిల్లా పోలిస్ కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి పోలిస్ అధికారులతో లోక్ సభ ఎన్నికలతో పాటు, నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. భూపాలపల్లి జిల్లా భౌగోళిక పరిస్థితి అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంటు నియోజకవర్గ పరిధి, పోలింగ్ లోకేషన్లు, పోలింగ్ కేంద్రాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, జిల్లాలో ఉన్న ఓటర్లు, ఎన్నికల సందర్భంగా సెక్యూరిటీ ప్లాన్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎస్పి కిరణ్ ఖరే వివరించారు. అనంతరం ఐజీ మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలిస్ అధికారులు, సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు నిర్వహించడానికి అధికారులందరూ సమిష్టిగా పనిచేయాలని పేర్కొన్నారు. శాంతి భద్రతల విషయంలో నిక్కచ్చిగా విధులు నిర్వహించాలని, ఎవరైనా చట్ట వ్యతిరేఖ చర్యలకు దిగితే కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. విధి నిర్వ హణలో అలసత్వం వహించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెండింగ్ ఉన్న నాన్ బేలబుల్ వారెంట్స్ వెంటనే ఎగ్జిక్యూట్ చేయాలని, ల్యాండ్ కేసులు, సివిల్ కేసులలో, ఎస్ఓపి ప్రకారం పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ఓల్డ్ పెండింగ్ ఉన్న కేసులలో ఇన్వెస్టిగేషన్ త్వరగా పూర్తిచేసి త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. లాంగ్ పెండింగ్ కేసులపై రివ్యూ నిర్వహించి సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పీ నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సీఐలు, నరేష్ కుమార్, మల్లేష్, రాజేశ్వరావు, నాగార్జున రావు, వసంత్ కుమార్, రామకృష్ణ, రవీందర్, రిజర్వు, ఇన్‌స్పెక్టర్‌లు నగేష్, కిరణ్, రత్నం, శ్రీకాంత్, జిల్లా పరిధి ఎస్సైలు పాల్గొన్నారు.

ఘనంగా నాగులమ్మ సుంకు పండగ

- గుట్ట వద్ద వనదేవతలకు పూజలు
- అలరించిన ఆదివాసీ థింసా నృత్యాలు
- భారీగా తరలి వచ్చిన సందర్శకులు









నవతెలంగాణ-మంగపేట

మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామంలో వెలిసిన గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ నాగులమ్మ మినీ జాతరలో భాగంగా గురువారం సుంకు పండగను బాడిశ వంశస్థులు ఘనంగా నిర్వహించారు. సుంకు పండగను పురస్కరించుకుని ఆలయ ప్రధాన పూజారులు బాడిశ రామకృష్ణస్వామి, నాగ రమేశ్ ల ఆధ్వర్యంలో నాగులమ్మ మణి రూపంలో కొలువున్న గండోర్రే గుట్ట వద్దకు చేరుకున్న వడ్డెలు, ఆదివాసీ పూజారులు పడ(గుహ) వద్ద పూజలు చేసారు. అనంతరం పాలయిగూడెం సమీపంలోని గోదావరి నదికి డోలు వాయిద్యాల నడుమ ఏల్పుల జెండాలు తీసుకు వెళ్లి గోదావరి ప్రవాహ అంచున ఏడు జలకం బావులను (చెలిమె)లను ఏర్పరిచి పూజారులు పూజలు చేశారు. అమ్మవారికి సంబంధించిన ఏల్పుల డాలు గుడ్డకు వరి ధాన్యంతో గురువారం రాత్రి 11.గంటల 45 నిమిషాలకు 'సుంకు' నిర్వహించి, డాలు గుడ్డ చరిత్రను ఆదివాసీ పూజారి నాగుల శ్రీరాములు వివరించారు. కాగా నాగులమ్మ సుంకులో అడుగడుగునా వారి సాంప్రదాయ పద్దతులు ప్రతిభింభించాయి, థింసా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అధిక సంఖ్యలో సందర్శకులు హాజరుకావడంతో ఆలయ పరిసరాలు జన సందోహంగా మారాయి. ఈ కార్యక్రమంలో ఆదివాసీ పూజారులు, వడ్డెలు బాడిశ నాగరమేష్, మడకం లక్ష్మయ్య, సోడి సత్యం, మూయబోయిన శివ, కుర్సం పుల్లయ్య, ఈసం సమ్మక్క, కోర్స శ్రీకాంత్, చౌలం భవానీ, కట్టం సమ్మక్క, తుర్స చిన్నాబ్బాయి, సోడి శ్రీను, ఇర్ప రామకష్ణ,కొమరం ధనలక్ష్మి, కొమరం పాపరావు, ఆదివాసీ కుల పెద్దలు కుర్సం విష్ణు మూర్తి, మడకం రాజేశ్వర్ రావు,కోర్స ముసలయ్య, కారం సాంబయ్య, మడకం రమేష్, కుర్సం నరేష్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వినయ్‌కుమార్ ప్రధాన కార్యదర్శులుగా సునీల్ కుమార్



నవతెలంగాణ - ములుగు

జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా సీనియర్ న్యాయవాది మస్ర గాని వినయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శులుగా కన్నోజు సునీల్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ములుగు జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో గురువారం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా మసరగాని వినయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా బజారు శ్యాంప్రసాద్, జనరల్ సెక్రెటరీ గా కన్నోజు సునీల్ కుమార్, జాయింట్ సెక్రెటరీగా రాధారపు శ్రీనివాస్, బి రామ్‌సింగ్, లేడీ జాయింట్ సెక్రెటరీగా మేకల మానస, ట్రెజరర్‌గా బానోతు స్వామిదాస్, కల్చరల్ అండ్ స్పోర్ట్స్ సెక్రటరీగా ఓరుగంటి రాజేం దర్, ఈసీ మెంబర్స్‌గా బల్ల ప్రతాప్, సుస్మిత, నవత, డి సంజీవ, మేకల అశోక్‌ను ఎన్నుకున్నారు. ఎక్స్ అఫీషియల్ మెంబర్లుగా మాజీ అధ్యక్షులు వై నర్సిరెడ్డి, బి చంద్రయ్య, వేణుగోపాలచారి ఎన్నికయ్యారు. బార్ సభ్యులు సమిష్టిగా సంబరాలు చేసుకున్నారు. ఎన్నికైన సభ్యులు బార్ మెంబర్స్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

తాడిచెర్ల పీఏసీఎస్ వైస్ చైర్మన్‌పై వీగిన అవిశ్వాసం

డీసీఓ శైలజ



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావుపై బొమ్మ రమేష్ రెడ్డితోపాటు కొందరు డైరెక్టర్లు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు డీసీఓ శైలజ పేర్కొన్నారు. గురువారం అవిశ్వాస తీర్మాన సమావేశానికి అవిశ్వాస నోటీసు ఇచ్చిన సభ్యులు గైర్హాజర్ కావడంతో ప్రస్తుత వైస్ చైర్మన్ ప్రకాష్‌రావు వైస్ చైర్మన్‌గా పూర్తి బాధ్యతలు నిర్వర్తించనున్నట్లు డీసీఓ ప్రకటించారు.

పోలింగ్ నమోదులో మొదటి స్థానంలో నిలవాలి

జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

పార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ నమోదులో ములుగు జిల్లా మొదటి స్థానంలో నిలవాలని, 100 శాతం ఓటింగ్ జరగాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ,అదనపు కలెక్టర్(రెవెన్యూ) సి హెచ్ మహేందర్‌జీతో కలిసి జిల్లా అధికారులు, యువత ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయం నుంచి గట్టమ్మ దేవాలయం వరకు స్వీప్ అధ్వర్యంలో ఓటర్ అగాహనపై సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇలా త్రిపాఠి మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ములుగు జిల్లా 100 శాతం ఓటింగ్ తో మొదటి స్థానంలో నిలిచేలా జిల్లాలోని ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం పండుగ వాతావరణంలో ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, పోలింగ్ శాతం పెంపొందించడం కోసం జిల్లాలో అన్ని



గ్రామాల్లో ఓటు హక్కు పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. 18 సంవత్సరాల నిండిన కొత్తగా ఓటు హక్కు పొందిన ఓటర్లందరూ ఓటు హక్కును వినియోగించుకొని సత్తా చాటాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమని, దానిని సద్వినియోగం చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజ, జిల్లా స్వీప్ నోడల్ అధికారి డీఆర్డీఓ శ్రీనివాస్‌కుమార్ చిన్నారులు, యువతతో కలిసి సైకిల్ ర్యాలీలో



పాల్గొన్నారు. ములుగు కలెక్టరేట్ కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ ఘట్టమ్మ దేవాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం ఓటర్ అవగాహనపై, ప్రజాస్వామ్యం, ఓటు హక్కు విలువలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) సీహెచ్ మహేందర్ జీ, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డీపీఎం సతీష్, డీసీఓ సర్దార్ సింగ్, తహసీల్దార్ విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలం లోని కోటగడ్డ గ్రామానికి చెందిన కమ్యునిస్ట్ నాయకుడు తుమ్మల భిక్షంరెడ్డి మరణించారు. బాధిత కుటుంబాన్ని గురువారం మంత్రి సీతక్క పరామర్శించారు. ముందుగా భిక్షం రెడ్డి చిత్ర పటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తుమ్మల భిక్షం రెడ్డి అకాల మరణం కమ్యునిస్ట్ ఉద్య మానికి తీరని లోటని అన్నారు. ఇదే గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్ తండ్రి అనారోగ్యం తో భాద పడుతుండగా వారిని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితులు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గురువారం వెకటాపూర్ మండలం నర్సాపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బొచ్చు అశోక్ ములుగు పట్టణంలోని ప్రగతి కాలనీ లో నిర్మించుకున్న నూతన గృహ ప్రవేశానికి హాజరయ్యారు. ములుగు పట్టణ కేంద్రానికి చెందిన జ్యోతి అనీల్ వివాహం ఇటీవలే జరగగా నూతన దంపతులను ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పర్యటలో భాగంగా మంత్రి సీతక్క పలు వివాహ కార్యక్రమాల్లో హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మంత్రి సీతక్కను ఘనంగా సన్మానించారు.



కోతులు... కుక్కల బెడద..

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలో కోతులు, కుక్కల బెడద రోజురోజుకు పెరుగిపోతోంది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండుమూడు రోజులకోసారి కోతులు, కుక్కల దాడిలో పలువురు గాయపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక చిన్నారులు, వృద్ధులు ఒంటరిగా బయటికి వెళ్లాలంటేనే కోతుల,కుక్కల బెడదతో జంకుతున్న పరిస్థితి నెలకొంది. ఇదే విషయం గ్రామపంచాయితీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. గ్రామంలో దాదాపు 300 కోతులు, 200 కుక్కలు ఉన్నాయని, ఎప్పుడు ఏ క్షణంలో దాడులు చేస్తాయోనని ప్రజలు జంకుతున్నారు. అధికారులు పట్టించుకుని కోతులు, కుక్కల బెడతను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

నిరుగారిన 'ఉపాధి' లక్ష్యం...!

2,19,125 పనిదినాలకు, 2,01281 పనిదినాలు పూర్తి

కేవలం 33 కుటుంబాలకే 100 రోజుల పని

జాబ్ కార్డులను సద్వినియోగం చేసుకోలేక పోతున్న కూలీలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో గ్రామీణ ఉపాధి హామీ పనులు మందకొడిగా సాగుతున్నాయి. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో మండల వ్యాప్తంగా 2,19,125 లక్షల పని దినాలు లక్ష్యం కాగా ఇప్పటికి 2,01,281 లక్షల పని దినాలు మాత్రమే ప్రభుత్వం కల్పించింది. జిల్లాలో మండలం 6వ స్థానంలో కొనసాగుతున్నట్లుగా తెలుస్తోంది. మార్చి 31తో ఆర్థిక సంవత్సరం పూర్తి కానుండటంతో మిగిలిన 3 రోజుల్లో 17,844వేల పని దినాలు పూర్తి చేయడం గగణమే. ఈ ఏడాది ఇప్పటి వరకు 4,178 కుటుంబాలకు ఉపాధి పని కల్పించింది. కాగా మండలంలో ఉపాధి పనుల లక్ష్యం చేరేలా లేదు. మండలంలో 15 గ్రామపంచాయితీల వారీగా పనులు గుర్తించిన యంత్రాంగం 2,19,125 లక్షల పని దినాలు కల్పించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టారు. జాబ్ కార్డు ఉన్న వారందరికీ పనులు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించారు. కానీ ఇప్పటి వరకు 2,01,281 లక్షల పని దినాలు పూర్తి చేసి 90శాతం లక్ష్యాన్ని చేరుకున్నారు.

మండలంలో 15 గ్రామపంచాయతీల్లో జాబ్ కార్డు కలిగిన కుటుంబాలు 8,441 ఉండగా 18,752 లక్షల కూలీలు ఉన్నారు.2023-24 సీజన్‌లో 8,441 కుటుంబాల్లో 11,079 కూలీలకు పనులు కల్పించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో



రూ.3.91కోట్లు ఉపాధిహామీలో ఖర్చు చేయగా, రూ.3.91కోట్ల రూపాయల వేతనంగా చెల్లించారు. ఇవే కాకుండా గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల్లో దాదాపు రూ.4 కోట్ల వరకు ఖర్చు చేశారు. కూలీలకు మార్చి నెల వేతనాలు పెండింగ్‌లో మాత్రమే ఉన్నాయి. మండలంలో ఉపాధిహామీ పనులకు హాజరైయ్యే కూలీల సంఖ్య ఈ నెలలో రికార్డుస్థాయిలో పెరిగింది.గత నెలలో పోలిస్తే సుమారుగా 500 మందికి పైగా కూలీలు పెరిగారు.మండలంలో 15 గ్రామపంచాయితీల్లో ఉపాది పనులు కొనసాగుతున్నాయి. మండలవ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 33 కుటుంబాలకు వంద రోజుల పని కల్పించారు. రెండేళ్ల క్రితం మండలంలో ఏటా కనీసం 44 కుటుంబాలకు వంద రోజుల పని కల్పించేవారు. గత రెండేళ్లుగా కూలీల సంఖ్య 500 పైగా పెరగడం గమనార్హం.



బాధితుడిని ఆదుకుంటాం

మంత్రి సీతక్క

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

మండలంలోని ముళ్లకట్ట గ్రామానికి చెందిన ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న చింత మోహన్‌రావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క బాధితుడిని గురువారం పరామర్శించారు. ఆయన ఇంటి వద్ద చికిత్స పొందుతుండడంతో అక్కడికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. పార్టీ తరుపున అండగా ఉంటామన్నారు. ఆమె వెంట బ్లాక్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు చిటమట రఘు, నాయకులు ఉన్నారు. అనంతరం రామన్నగూడెం గ్రామానికి చెందిన పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాలరాజు కుమార్తె శశిత వివాహానికి హాజరై వధువరులను మంత్రి సీతక్క ఆశీర్వదించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

పార్టీలు మార్చడంలో పుట్ట దిట్ట

మొసలి కన్నీరు కారుస్తున్న బీఆర్ఎస్

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పార్టీలు మారడంలో దిట్ట అని కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ ఆరోపిం చారు. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పూటకో పార్టీ మారుస్తున్న చైర్మన్ పుట్ట బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నా



రనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అవినీతి పరుడు పీఏసీఎస్ చైర్మన్ గా ఉండడంతో అతన్ని తొలగించడానికే కాంగ్రెస్ సభ్యులు అవిశ్వాసం పెట్టారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ మొసలి కన్నీరు కారుస్తున్నట్లుగా తెలిపారు .రైతుల పంటలు ఎండుతున్నాయని చెప్పే బీఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టులో కోట్ల కుంభకోణం చేశారని దీంతో రైతులకు చుక్క నీరు రాలేదన్నారు. లక్ష కోట్లతో నిర్మాణం చేపట్టిన మేడిగడ్డ ప్రాజెక్టు మూడేళ్లకే మూణ్ణాళ్ళ ముచ్చటగా మారిందన్నారు. దళితబంధు ఇస్తామని ప్రలోభాలకు గురి చేసి రాత్రికిరాత్రే బీఆంఎస్‌లో కాంగ్రెస్ నాయకులను చేర్చుకున్న చరిత్ర బీఆర్ఎస్‌దేనని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతిరావు, బానోతు సమ్మక్క, సగ్గెం రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, కేశారపు చెంద్రయ్య, ఇందారపు ప్రభాకర్, బొబ్బిలి రాజు గౌడ్, రాహుల్, రాగం రమేష్, మదు, రాజబాబు, మహేష్ పాల్గొన్నారు.

ప్రజాపంపిణీ, అక్రమాలపై ప్రభుత్వం దృష్టి..

బినామీ డీలర్లకు చెక్

ఈ-పాస్ లాగిన్ లో మార్పులు

డీలర్ తోపాటు మరో ఇద్దరికే అవకాశం

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రజాపంపిణీ వ్యవస్థలో అక్రమాలు అరికట్టడంతో పాటు, బినామీ రేషన్ డీలర్లకు చెక్ పెట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఇటీవల పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన డీఎస్ చౌహన్ ఆదిశగా ప్రత్యేక చర్యలు చేపట్టారు. బినామీ డీలర్ల గుర్తింపు కోసం క్షేత్ర స్థాయిలో సర్వేతో పాటు, ఈపాస్ లాగిన్ లోనూ మార్పులు చేసినట్లు తెలుస్తోంది. డీలర్‌తోపాటు రక్త సంబంధీకులు మాత్రమే ఈ యంత్రంలో లాగిన్ అయ్యేలా మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఇదివరకు రేషన్ బియ్యం పంపిణీ చేయాలంటే తనకు కేటాయించిన ఈ పాస్ మిషన్ లో తన వేలిముద్ర ద్వారా లాగిన్ కావాలి. ఒకవేళ డీలర్ అనారోగ్యానికి గురైన,ఇతరత్రా ప్రత్యేక పరిస్థితుల్లో పౌరసరఫరాలశాఖ వారికి వెసలుబాటు కల్పించింది. డీలర్ ప్రతిపాదించిన మరో ముగ్గురు వ్యక్తులు లాగిన్ అయ్యే అవకాశం కల్పించారు. అదే అదునుగా కొంత మంది బినామీలకు తెరలేపారు.అయితే బినామీలుగా వచ్చిన వారు ఇష్టానుసారంగా దుకాణాలు తెరవడం, సకాలంలో బియ్యం పంపిణీ చేయకుండా కార్డుదారులకు ఇబ్బందులు కలిగించారు. అర్హులైన వారికే ఈ పాస్ లాగిన్ కు అవకాశం ఇవ్వాలని గతంలో నుంచే నిబంధనలు ఉన్నప్పటికీ కొంతమంది రెవెన్యూ అధికారులు వాటిని పట్టించుకోలేదు.ఈ పాస్ లో వేలిముద్రలు నమోదు చేసే అవకాశం తహశీల్దార్లకే ఉంటుంది.అయితే రెవెన్యూ సిబ్బంది కొంతమంది తహశీల్దార్ల తెలియకుండానే డీలర్లతో కుమ్మక్కై వారు చెప్పిన వేలిముద్రలు సేకరించి మిషన్ లో నమోదు చేశారు. దీంతో పలుచోట్ల డీలర్లు కాకుండా బినామిలు పెత్తనం సాగిస్తున్నా రు. ఈ క్రమంలో అందిన ఫిర్యాదుల నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ ప్రక్షాళన చేపట్టింది. ఈమేరకు రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వేలు చేపట్టారు. గత జనవరిలో ప్రతి దుకాణాన్ని తనిఖీ చేసి వివరాలు అరా తీశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్నవారిని అధికారులు గుర్తించి నివేదికను అందించారు. ఈ పాస్ లాగిన్‌లో మార్పులు చేశారు. డీలర్ తోపాటు వారి కుటుంబీకుల్లో ఇద్దరికి మాత్రమే లాగిన్ అవకాశం కల్పించారు. వారి ఇంట్లో సోదరి, సోదరులకు ఇవ్వకూడదని నిర్ణయించారు. డీలర్ కు పెళ్లి కాకపోతే అతడితోపాటు తల్లిదండ్రులకు అవకాశం కల్పించారు. నామినీలు రేషన్ కార్డులో పెరు కలిగి ఉండడంతోపాటు తహశీల్దార్ డిక్లరేషన్ ఇచ్చిన వారి వివరాలను స్కాన్ చేసి ఈ పాస్ మిషన్ లో నమోదు చేస్తారు.



చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలోని రైతు భవనంలో వినయ్ కుమార్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను గురువారం జాతీయ మిర్చి బోర్డు డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినయ్ కుమార్ రెడ్డి ట్రస్ట్ సేవలు వెలకట్టలేవని కొనియాడారు. వేసవి ఉష్ణోగ్రత లు రోజు రోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వేసవి తాపం నుండి సేద తీరడానికి గ్రామ ప్రజలకు అనువుగా ఉన్న చోట చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన ట్రస్టు చైర్మన్ నాసిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ నాసిరెడ్డి భార్గవ్ రెడ్డి, నాగిరెడ్డి అచ్చమ్మ,కష్టారెడ్డి,పాడి దామోదర్ రెడ్డి, దాట్ల శ్రీనివాసరాజు, కాట్రగడ్డ రవీంద్రనాథ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



జెడ్పీటీసీ ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలో గురువారం జరిగిన పలు శుభకార్యక్రమాల్లో జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్ పాల్గొన్నారు. కుదురుపల్లి గ్రామంలో నవతెలంగాణ విలేకరి కాట్రేవుల లచ్చయ్య యాదవు కుమారుడు శ్రవణ్ కుమార్‌యాదవ్ శైలజవివా వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు సహకార బ్యాంకు చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, కాటారం, మహదేవపూర్ మండలాల యాదవ సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



జెడ్పీటీసీ సాగర్ పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని జూకల్ మాజీ సర్పంచ్ పుట్టపాక మహేందర్ తండ్రి పుట్టపాక రాజయ్య మృతిచెంది ఏడాది అవుతోంది. గురువారం బాధిత కుటుంబాన్ని జెడ్పీటీసీ గొర్రె సాగర్ పరామ ర్శించారు. పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి ఎంపీటీసీ జంబుల తిరుపతి, నాయకులు పువ్వాడ వెంకన్న, గుర్రం మహేందర్ చాడ ఆనంద్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి సిరికొండ పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని నవాబుపేట గ్రామంలోతీగల రాజు భార్య అనిత ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి గురువారం పరామర్శించారు. తల్లి మృతి చెందినప్పటికీ 10వ తరగతి పరీక్షలు రాస్తున్న మృతురాలి కుమారుడు వరుణ్, కూతురు సహస్రను హక్కున చేర్చుకుని ఓదార్చారు. మంచిగా చదివి ప్రయోజకులు కావాలని సూచించారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు చింతల రమేష్ ముదిరాజ్, కర్రే అశోక్ రెడ్డి,పుల్లూరి సతీష్, నాయకులు కానుగుల కొమురయ్య పువ్వాటి హరికృష్ణ, గురుకుంట్ల కిరణ్ ఉప్పుల కిరణ్, చిదిరాల స్కైలాబ్, ఎల్ఐసి కుమార్ మోత్కూరి సంతోష్, ఆకాష్, కుమార్, వేణువంక శ్రీదేవి, కోడెల రాజమల్లు, నంది తదితరులు పాల్గొన్నారు.